# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 112 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం- 25 - ఏప్రిల్ - 2025


### పహల్గామ్ ఉగ్రదాడి..

## తెలంగాణలో హై అలెర్ట్

- ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించిన కాంగ్రెస్..
- ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించింది.
- 'ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంపై సీడబ్ల్యూసీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.
- దేశంలో మనోభావాలను రెచ్చగొట్టడానికి హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు.


వివరాలు 2లో..

కశ్మీర్: జమ్మూ కశ్మీర్‌లోని పహెల్గాం లో జరిగిన ఉగ్రదాడి యావత్ దేశాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. ఈ దాడి నేపథ్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గురువారం సమావేశమైంది. ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించిన కాంగ్రెస్.. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేసింది. పాక్ కుట్ర పన్నిన ఈ దాడి మన ప్రజాస్వామ్య విలువలపై ప్రత్యక్ష దాడి అని తెలిపింది. ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించింది. ఉగ్రవాదులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని దీనికి గాను కేంద్ర ప్రభుత్వం తన అధికారా లన్నింటినీ ఉపయోగించుకోవాలని సూచించింది. ఘటనకు దారి తీసిన ఇంటలిజెన్స్ వైఫల్యం, భద్రతా లోపాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని

### ఉగ్రదాడిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి.. సీడబ్ల్యూసీ భేటీలో కాంగ్రెస్ డిమాండ్




- ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించింది.
- 'ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంపై సీడబ్ల్యూసీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.
- ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్రం అత్యంత కీలక సమావేశం..

### కుంభమేళా తరహాలో బీఆర్ఎస్

## రజతోత్సవ సభ జరగబోతుంది


2లో

తెలంగాణ బాగుండాలని బీఆర్ఎస్ నాయకులు కోరుకుంటారని..

16 నెలల కాంగ్రెస్ పాలనలో 16 పనులు కూడా కాలేదని విమర్శించారు.

కాంగ్రెస్ నాయకులు అవాకులు, చెవాకులు, పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

హైదరాబాద్ : తెలంగాణ ప్రజలకు శ్రీరామ రక్షగా నిలబడేది గులాబీ జెండా మాత్రమేనని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ బాగుండాలని బీఆర్ఎస్ నాయకులు కోరుకుంటారని.. కానీ కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాత్రం తమకు ఓట్లు బాగా రావాలని అనుకుంటున్నారని విమర్శించారు. ఆ రెండు పార్టీలు ప్రజల మధ్య చీలక తీసుకొచ్చి ఓట్లు పొందేందుకు ప్రయత్నాలు చేస్తుంటాయని మండిపడ్డారు. మిగతా..2లో

## తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు: రెండు రోజులు వడగాల్పుల హెచ్చరిక!

- తెలంగాణలో రాబోయే 2 రోజులు ఎండల తీవ్రత అధికం
- సాధారణం కన్నా 2-3 డిగ్రీలు పెరగనున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు
- రేపు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వడగాల్పుల ప్రమాదం
- ఉపరితల ద్రోణి ప్రభావంతో శుక్ర, శనివారాల్లో వర్షాలు కురిసే అవకాశం
- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు తిరిగి పెరిగే అవకాశం ఉందని, రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత గణనీయంగా అధికమవుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వాతావరణ కేంద్రం విడుదల చేసిన తాజా బులెటిన్ ప్రకారం, రాబోయే 48 గంటల్లో రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయిల కంటే 2 నుంచి 3 డిగ్రీల సెల్సియస్ అధికంగా నమోదయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా, ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో నేడు, రేపు అక్కడక్కడా వడగాల్పులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించింది. రాత్రి సమయాల్లో కూడా ఉక్కపోత, వేడి వాతావరణం అధికంగా ఉంటుందని తెలిపింది. అయితే, ఈ తీవ్రమైన ఎండల నుంచి కాస్త ఉపశమనం కలిగించే వార్తను కూడా వాతావరణ కేంద్రం అందించింది. ఉత్తర, దక్షిణ భారత ప్రాంతాల మధ్య ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వాతావరణం మారే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా..2లో


వివరాలు 2లో..

### కూటమి ప్రభుత్వ అప్పులు, సంపద సృష్టిలో స్పష్టత కొరవడిందన్న బుగ్గన




- చంద్రబాబు అనుభవం దృష్ట్యా ప్రజలు నమ్మకం ఉంచారని వ్యాఖ్య
- క్షేత్ర స్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని మండిపాటు
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆర్థిక పరిస్థితి మెరుగుపడలేదని,

### ఈనెల 26న మత్స్యకార భరోసా

## స్వయంగా అందజేయనున్న సీఎం చంద్రబాబు

- ఈనెల 26న మత్స్యకార భరోసా లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి మొదలు
- ఈ నెల 26న అమరావతి నుంచి విశాఖ మీదుగా బుడగట్లపాలెం వెళ్లనున్న సీఎం
- రూ.20 వేలు భృతి ఇస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చిన విషయం


వివరాలు 2లో..

అమరావతి : ఈ నెల 26వ తేదీ నుంచి మత్స్యకార భరోసాను సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి శ్రీకారం చుట్టనున్నారు. మత్స్యకారులకు చేపల వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని స్వయంగా సీఎం అందజేయనున్నారు. భృతిని అందజేసి వారితో ముఖాముఖి : రూ.20 వేలు భృతి ఇస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఇప్పటికే ప్రభుత్వం మంత్రివర్గంలో ఆమోదించి ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 26న అమరావతి నుంచి విశాఖ మీదుగా బుడగట్లపాలెం వెళ్లనున్న సీఎం మత్స్యకారులకు భృతిని అందజేసి వారితో ముఖాముఖి నిర్వహించనున్నారు. ప్రజావేదిక నిర్వహణతో పాటు పార్టీ నేతలతోనూ సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం తిరిగి విశాఖ మీదుగా అమరావతికి ముఖ్యమంత్రి రానున్నారు. ఏటా చేపల నిషేధం అమలు మిగతా..2లో


### కర్రెగుట్టలపై రెండు రోజులుగా

## బాంబుల వర్షం..



- దాదాపు 1000 మంది మావోయిస్టులను సుమారు 20వేల మంది భద్రతా సిబ్బంది చుట్టుముట్టినట్లు తెలుస్తోంది.
- ప్రజలు ఎవరూ అటవీ ప్రాంతంలోకి రావొద్దని హెచ్చరించారు.
- మరోవైపు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలంటున్న పౌరహక్కుల నేతలు కాల్పులు తక్షణం

### భారత పర్యటన ముగించుకుని అమెరికా బయల్దేరిన జేడీ వాన్స్



- నాలుగు రోజుల పాటు భారత్ లో పర్యటించిన అమెరికా ఉపాధ్యక్షుడు
- ప్రధాని మోదీతో చర్చలు
- భారత్ లోని చారిత్రక ప్రదేశాల సందర్శన
- నేడు జైపూర్ నుంచి వాషింగ్టన్ పయనం

ఢిల్లీ: అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భారత పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు.

### అలా అడిగి మరీ చంపారంటే

## ఎంతటి దారుణం.. ఉగ్రదాడిపై పవన్

- ఏ ధర్మాన్ని ఆచరిస్తారని తెలుసుకుని హతమార్చారంటే ఎంతటి దారుణమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మండిపడ్డారు.
- ఏం జరిగిందో వారు చెబుతుంటే తనకే పేగులు మెలిబెట్టినట్లు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.
- ఆపై కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.
- ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.



నెల్లూరు, ఏప్రిల్ 24: జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదనరావుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. గురువారం కావలి చేరుకున్న పవన్.. నేరుగా మధుసూదనరావు ఇంటికి వెళ్లి.. ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆపై కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. కాశ్మీర్‌లో కిరాతకంగా తూటాలు పేలిస్తే, దేశ వ్యాప్తంగా మధుసూదనరావుకు నివాళులర్పించారన్నారు. మిగతా..2లో

### మోడీ, అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి..

## ఉగ్రదాడిపై షర్మిల సంచలన ట్వీట్

- దేశంలో శాంతి భద్రతలు గొప్పగా ఉన్నాయని ప్రధాని మోడీ ఒక క్యాంపెయిన్ నడిపారు.
- ఉగ్రవాదం కంట్రోల్ చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. మోడీ చౌకిదార్ అని చెప్పుకుంటున్నారు.
- మోడీ శ్రమ దేశ భద్రత కోసం పెట్టి ఉంటే బయట వాళ్ళు చొరబడే పరిస్థితి లేదు' అని షర్మిల ఎక్స్‌లో రాసుకొచ్చారు.


2లో

జమ్మూకశ్మీర్ : జమ్మూకశ్మీర్ లోని పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు గురువారం సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి మనం దేశం మీద జరిగిన దాడి. దేశంలో శాంతి భద్రతలు గొప్పగా ఉన్నాయని ప్రధాని మోడీ ఒక క్యాంపెయిన్ నడిపారు. పెద్ద పెద్ద బోర్డులు పెట్టారు. ఇది చూసి ఏటా రెండు కోట్ల మంది కశ్మీర్‌కు వెళ్తున్నారు. ఇలాంటి ప్రాంతంలో సెక్యూరిటీ లోపం ఎందుకు? ఇది ముమ్మాటికి భద్రత లోపమే. మిగతా..2లో

## ఈనెల 26న మత్స్యకార భరోసా

# స్వయంగా అందజేయనున్న సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

రొయ్యలు, చేపలు గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేస్తాయి. ఇందుకు 2 నెలల సమయం పడుతుంది. తద్వారా ఇవి మత్స్యకారుల ఉపాధికి దారి చూపుతాయి. ఈ కారణంతోనే ఏటా చేపల నిషేధం అమలులో ఉంటుంది. ఈ సమయంలో మర, ఇంజిన్ బోట్లు వేటకు దూరంగా ఉండాలి. కర్ర తెప్పలకు ఎలాంటి ఆంక్షలు ఉండవు. మత్స్యకారలు నిబంధనలు అతిక్రమించకుండా అధికార యంత్రాంగం పర్యవేక్షణ చేస్తుంది. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు 15 ఏళ్ల కిందటి వరకు బియ్యం ఇచ్చేవారు. ఆ తర్వాత నగదు అందిస్తూ వస్తున్నారు. అర్హత కలిగిన వారికి మత్స్యకార భరోసా కింద రూ.20 వేల చొప్పున ఇవ్వనున్నట్లు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఇంజిన్ తెప్పకు ఆరుగురు, పెద్ద మర పడవలకు 8 మంది ఉంటారు. చేపల వేట నిషేధానికి సంబంధించి గ్రామాల వారీగా ఉద్యోగులకు సూచనలు చేశామని అధికారులు తెలిపారు. మత్స్యకారులు నిబంధనలు ఉల్లంఘించి చేపల వేటకు వెళ్తే కేసులు నమోదు చేయడంతోపాటు సంక్షేమ పథకాల లబ్ధికి దూరమవుతారని హెచ్చరించారు.

## తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు

# : రెండు రోజులు వడగాల్పుల హెచ్చరిక!

మొదటి పేజి తరువాయి

దీని ఫలితంగా శుక్రవారం, శనివారాల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. ఈ వర్షాలు ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులతో కూడి ఉండొచ్చని అంచనా వేసింది. కాబట్టి, రానున్న రెండు రోజులు ప్రజలు ఎండ తీవ్రత, వడగాల్పుల నుంచి రక్షణ పొందాలని, ఆ తర్వాత కురిసే అకాల వర్షాల విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

## మోడీ, అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలి..

# ఉగ్రదాడిపై షర్మిల సంచలన ట్వీట్

మొదటి పేజి తరువాయి

టూరిస్టులపై కాల్పులు జరుపుతుంటే ఆర్మీ వాళ్ళు లేనే లేరు. ఒక కన్ను వేసి ఉంచే వాళ్ళు లేనే లేరు. ప్రొటెక్షన్ కోసం ఉండే సెక్యూరిటీ కూడా లేదు. ఇంతమంది చనిపోయారు అంటే ప్రభుత్వ లోపమే. ఉగ్రవాదం కంట్రోల్ చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. మోడీ చౌకిదార్ అని చెప్పుకుంటున్నారు. ఇదేనా చౌకిదార్ తనం. ఈ ఘటనకు అమిత్ షా, మోడీ బాధ్యత వహించి రాజీనామాలు చేయాలి. ఇది ఇంటెలిజెన్స్ ఫెయిల్యూర్. ఇవాళ నిఘా వ్యవస్థ దేశం కోసం పనిచేయడం లేదు. ఇండియా ఇంటెలిజెన్స్ అంతా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న వాళ్ల మీద పనిచేస్తుంది.

### ఉగ్రదాడి మృతులకు పవన్ కన్నీటి నివాళి

ఇంత ఘోరంగా సెక్యూరిట విఫలం కావడం దారుణం. వీళ్లకు అధికారంలో ఉండే హక్కు లేదు. వీళ్ళు దేశానికి చౌకిదార్ కాదు.. బీజేపీకి చౌకిదార్లు. ఈ దేశ దర్యాప్తు వ్యవస్థలను సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారు. నిఘా వ్యవస్థ బలం అంతా మోడీ కోసం పని చేస్తుంది. దేశ భద్రతను గాలికొదిలేశారు. ఇది ముమ్మాటికి కేంద్రం తప్పిదమే. ఈ ఘటనలో ఒక ముస్లిం కూడా చనిపోయారు. దేశంలో ఉన్న ముస్లింలను చెడ్డవాళ్ళు అని చూపించే ప్రయత్నం చేస్తున్నారు. మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. ఈ దేశంలో మతం పేరుతో యుద్ధం చేస్తున్నారు. ఈ దేశంలోనే ఇంటర్నల్‌గా భద్రత లేదు. అన్ని మతాలు సమానం అనే పరిస్థితి లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తీవ్రవాదులకు అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. మోడీ శ్రమ దేశ భద్రత కోసం పెట్టి ఉంటే బయట వాళ్ళు చొరబడే పరిస్థితి లేదు' అని షర్మిల ఎక్స్‌లో రాసుకొచ్చారు.

## ఉగ్రదాడిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి..

# సీడబ్ల్యూసీ భేటీలో కాంగ్రెస్ డిమాండ్

మొదటి పేజి తరువాయి

కశ్మీర్: జమ్మూ కశ్మీర్‌లోని పహెల్గాం లో జరిగిన ఉగ్రదాడి యావత్ దేశాన్ని కుదిపేసిన విషయం తెలిసిందే. ఈ దాడి నేపథ్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ గురువారం సమావేశమైంది. ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించిన కాంగ్రెస్.. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేసింది. పాక్ కుట్ర పన్నిన ఈ దాడి మన ప్రజాస్వామ్య విలువలపై ప్రత్యక్ష దాడి అని తెలిపింది. ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు వెల్లడించింది. ఉగ్రవాదులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని దీనికి గాను కేంద్ర ప్రభుత్వం తన అధికారాలన్నింటినీ ఉపయోగించుకోవాలని సూచించింది. ఘటనకు దారి తీసిన ఇంటలిజెన్స్ వైఫల్యం, భద్రతా లోపాలపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని పేర్కొంది.

### : పెహల్‌గామ్ ఉగ్రదాడి తర్వాత ముంబైలో హై అలర్ట్

ఈ మేరకు ఉగ్రదాడిని ఖండిస్తూ సీడబ్ల్యూసీ ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. 'ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంపై సీడబ్ల్యూసీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. మృతుల కుటుంబాలను ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోంది. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. దేశంలో మనోభావాలను రెచ్చగొట్టడానికి హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు. ఈ టైంలో కాంగ్రెస్ శాంతి కోసం విజ్ఞప్తి చేస్తోంది' అని తీర్మానంలో పేర్కొంది. ఐక్యత, అంకితభావం ద్వారా మాత్రమే ఉగ్రవాదాన్ని ఎదుర్కోగలమని తెలిపింది. భారత్‌లో లక్షలాది మంది యాత్రికులు ఉన్నారని వారి భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించాలని తీర్మానంలో పేర్కొంది. ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్రం అత్యంత కీలక సమావేశం.. అమిత్ షా, రాహుల్ గాంధీ హాజరు ఈ విషాదాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించింది. ఈ టైంలో ఐక్యతను ప్రదర్శించాల్సిన అవసరం ఉందని తెలిపింది. అంతకుముందు ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి నివాళులర్పించడానికి కాంగ్రెస్ నాయకులు ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అగ్రనేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ , సీనియర్ నేతలు జైరాం రమేష్, పవన్ ఖేరా, కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఉగ్రదాడిపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి..

# సీడబ్ల్యూసీ భేటీలో కాంగ్రెస్ డిమాండ్

మొదటి పేజి తరువాయి

### పెహల్‌గామ్ ఉగ్రదాడి తర్వాత ముంబైలో హై అలర్ట్

ఈ మేరకు ఉగ్రదాడిని ఖండిస్తూ సీడబ్ల్యూసీ ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. 'ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడంపై సీడబ్ల్యూసీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. మృతుల కుటుంబాలను ప్రగాఢ సానుభూతి తెలియజేస్తోంది. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం. దేశంలో మనోభావాలను రెచ్చగొట్టడానికి హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు. ఈ టైంలో కాంగ్రెస్ శాంతి కోసం విజ్ఞప్తి చేస్తోంది' అని తీర్మానంలో పేర్కొంది. ఐక్యత, అంకితభావం ద్వారా మాత్రమే ఉగ్రవాదాన్ని ఎదుర్కోగలమని తెలిపింది. భారత్‌లో లక్షలాది మంది యాత్రికులు ఉన్నారని వారి భద్రతను జాతీయ ప్రాధాన్యతగా పరిగణించాలని తీర్మానంలో పేర్కొంది. ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్రం అత్యంత కీలక సమావేశం.. అమిత్ షా, రాహుల్ గాంధీ హాజరు ఈ విషాదాన్ని రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించింది. ఈ టైంలో ఐక్యతను ప్రదర్శించాల్సిన అవసరం ఉందని తెలిపింది. అంతకుముందు ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి నివాళులర్పించడానికి కాంగ్రెస్ నాయకులు ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే అగ్రనేతలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ సీనియర్ నేతలు జైరాం రమేష్, పవన్ ఖేరా, కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు.

# ఇటు ఎండలు.. అటు వర్షాలు..

తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి.. ఓ వైపు తీవ్రమైన ఎండలు దారెత్తిస్తున్నాయి.. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు. అలాగే.. ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో అమరావతి వాతావరణ కేంద్రం కీలక ప్రకటన విడుదలచేసింది. రాబోవు మూడు రోజులు వర్షాలతో పాటు.. ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణశాఖ పేర్కొంది. వివరాల ప్రకారం.. ఉత్తర ఛత్తీస్‌గఢ్ %డ% పొరుగు ప్రాంతం నుండి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉత్తర-దక్షిణ ద్రోణి ఇప్పుడు మధ్య ఛత్తీస్‌గఢ్ నుండి విదర్భ, తెలంగాణ, అంతర్గత కర్ణాటక, తమిళనాడు మీదుగా గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉంది. ఆంధ్ర ప్రదేశ్ మరియు యానంలో దిగువ ట్రోపో ఆవరణములో దక్షిణ - నైరుతి గాలులు వీస్తున్నాయి. ఏపీలో మరో మూడు రోజుల పాటు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచింది. ఏపీలో ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటాయి.. సాధారణం కంటే 2 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. ఏపీలో 11జిల్లాలకు వాతావరణ శాఖ హై అలర్ట్ ఇచ్చింది.

వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు :

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ యానాం :-

గురువారం, శుక్రవారం, శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 30-40 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :-

# అలా అడిగి మరీ చంపారంటే ఎంతటి దారుణం.. ఉగ్రదాడిపై పవన్

మొదటి పేజి తరువాయి

ఈ సంఘటనను కుటుంబ సభ్యులు ఇంకా నమ్మలేకపోతున్నారని తెలిపారు. వారితో మాట్లాడినప్పుడు... ఆయన భార్య, పిల్లలు ఏం జరిగింది.. ఎలా జరిగిందో చెప్పారన్నారు. వాళ్లు చెబుతుంటే తనకే పేగులు మెలబెట్టినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ధర్మాన్ని ఆచరిస్తారని తెలుసుకుని హతమార్చారంటే ఎంతటి దారుణమని మండిపడ్డారు. తాను మాట్లాడలేక పోతున్నానని.. రేపో, ఎల్లుండో మంగళగిరిలో ప్రెస్‌మీట్ పెట్టి అన్ని వివరిస్తానని తెలిపారు. రేపు (శుక్రవారం) వైజాగ్ కూడా వెళుతున్నానని చెప్పారు. ఎంత శాడిస్టికల్‌గా, మెతడాలికల్‌గా, కోల్డ్ బ్లెడెడ్‌గా చంపేశారన్నారు. కాశ్మీర్ రెండేళ్లుగా ప్రశాంతంగా ఉందనే ఇంతటి దారుణానికి, కిరాతకానికి పాల్పడ్డారని మండిపడ్డారు. సమ్మర్‌లో షూటింగ్ కోసం కాశ్మీర్‌కు చాలా సార్లు వెళ్లానని.. అక్కడ పరిస్థితులు తనకు తెలుసన్నారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పవన్ వెంట మంత్రులు ఆనం, నాదెండ్ల, సత్యకుమార్, ఎమ్మెల్యేలు కావ్యా కృష్ణారెడ్డి, సోమిరెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ జాతీయనేత మధుకర్ ఉన్నారు.

### ఆ ఆపరేషన్‌తో తెలంగాణకు సంబంధం లేదు

కాగా.. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రమూకల దాడిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మధుసూదన్‌రావు ప్రాణాలు కోల్పోయాడు.



బెంగళూరులో సాఫ్ట్‌వేర్‌గా స్థిరపడ్డ మధుసూదన్ ఫ్యామిలీతో కలిసి పహల్గామ్ విహారయాత్రకు వెళ్లారు. అయితే ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అతడు మృతిచెందాడు. బుధవారం రాత్రి మధుసూదన్ మృతదేహాన్ని చెన్నై ఎయిర్‌పోర్టుకు.. అక్కడి నుంచి రోడ్డు మార్గాన నెల్లూరు జిల్లా కావలికి తీసుకొచ్చారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీమున్నీరుగా విలపించారు. ఇక పెహల్గామ్ ఉగ్రదాడిలో మరో ఏపీ వాసి కూడా ప్రాణాలు కోల్పోయాడు. విశాఖకు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఉగ్రమూకల దాడిలో మృతిచెందాడు.

## కూటమి ప్రభుత్వ అప్పులు,

# సంపద సృష్టిలో స్పష్టత కొరవడిందన్న బుగ్గన

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంపద సృష్టిలో వెనుకబడి, అప్పులు చేయడంలో మాత్రం ముందుందని వైసీపీ సీనియర్ నేత, రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆర్థిక పరిస్థితి మెరుగుపడలేదని, అప్పులు, సంపద సృష్టి విషయంలో స్పష్టత కొరవడిందని అన్నారు. ప్రభుత్వ అప్పుల లెక్కలపై ప్రజల్లో గందరగోళం నెలకొందని బుగ్గన పేర్కొన్నారు. అప్పుల గణాంకాలను కొందరు 'మట్కా లెక్కల' మాదిరిగా చెబుతున్నారని ప్రజలు అనుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. సంపద సృష్టిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వంపై ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం దృష్ట్యా నమ్మకం ఉంచారని, కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని ఆయన అన్నారు. కేంద్రంలో మద్దతు ఉందని చెప్పుకుంటున్నా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలో ఎటువంటి సానుకూల మార్పు కనిపించడం లేదని ఆయన ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్ర పన్నుల ఆదాయం రూ. 81,400 కోట్లుగా ఉందని బుగ్గన గుర్తుచేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వ ఆదాయం, తమ హయాంతో పోలిస్తే 7.5 శాతం తక్కువగా ఉందని, సంపద సృష్టి తగ్గిపోయిందని ఆయన ఆరోపించారు. "సంపద సృష్టి తక్కువ.. అప్పులు ఎక్కువ.. ఇదే కూటమి ప్రభుత్వ పనితీరు" అని ఆయన ఎద్దేవా చేశారు. తాము సామాన్య ప్రజల సంక్షేమం కోసం పాలన సాగించామని, వైసీపీ అప్పులు చేసిందని విమర్శించే కూటమి ప్రభుత్వం, అంతకంటే ఎక్కువ అప్పులు చేసి ఆ నిధులను ఎవరికి పంచుతోందని ఆయన నిలదీశారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమలైన పథకాలు ప్రస్తుతం ప్రజలకు అందడం లేదని బుగ్గన ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో, కూటమి ప్రభుత్వం ఇస్తామన్న హామీలు, పథకాలు కూడా కార్యరూపం దాల్చడం లేదని విమర్శించారు. మరి ఈ పరిస్థితుల్లో రాష్ట్ర సంపద అంతా ఎక్కడికి వెళుతోందని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

## భారత పర్యటన ముగించుకుని

# అమెరికా బయల్దేరిన జేడీ వాన్స్

మొదటి పేజి తరువాయి

ఇవాళ ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి జైపూర్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో వాషింగ్టన్‌కు తిరుగు పయనమయ్యారని అధికార వర్గాలు వెల్లడించాయి. వాన్స్ వెంట భార్య ఉష వాన్స్, వారి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇటీవల ప్రధాని మోదీతో భేటీ అనంతరం... వాన్స్ కుటుంబం సోమవారం (ఏప్రిల్ 21) రాత్రి ఢిల్లీ నుంచి జైపూర్ చేరుకుంది. మరుసటి రోజు, మంగళవారం (ఏప్రిల్ 22) నాడు వారు చారిత్రక అంబర్ కోటను సందర్శించారు. అనంతరం జైపూర్‌లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో జేడీ వాన్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాల ప్రాముఖ్యతపై ప్రసంగించారు. బుధవారం (ఏప్రిల్ 23) నాడు వాన్స్ కుటుంబం ఆగ్రా నగరాన్ని సందర్శించింది. అక్కడ వారు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన తాజ్ మహల్ అందాలను తిలకించారు. ఆగ్రా పర్యటన అనంతరం వారు తిరిగి



జైపూర్ చేరుకున్నారు. జేడీ వాన్స్ తన భారత పర్యటనను సోమవారం (ఏప్రిల్ 21) ఢిల్లీలో ప్రారంభించారు. తొలుత వారు ఢిల్లీలోని అక్షరధామ్ ఆలయాన్ని సందర్శించారు. ఆ తర్వాత దేశ రాజధానిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నాలుగు రోజుల పర్యటన అనంతరం వారు జైపూర్ నుంచి స్వదేశానికి బయలుదేరి వెళ్లారు.

### ప్రాధాన్యత కోల్పోయిన వాన్స్ పర్యటన!

ఓవైపు, విశిష్ట అతిథి జేడీ వాన్స్ పర్యటన కొనసాగుతున్న తరుణంలోనే జమ్మూకశ్మీర్ లో పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. దాంతో, ఆయన పర్యటన గురించి ఎవరూ పెద్దగా ఆసక్తి చూపలేకపోయారు. భారత కేంద్ర ప్రభుత్వం కూడా వాన్స్ భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం తప్పించి, ఇంకెలాంటి ప్రాముఖ్యతను ఇవ్వలేకపోయింది. సాధారణ పరిస్థితుల్లో అయితే, జేడీ వాన్స్ భారత పర్యటన మీడియాలో ప్రముఖంగా కనిపించేది. కేంద్ర ప్రభుత్వం దృష్టి అంతా ఆయన చుట్టూనే కేంద్రీకృతమై ఉండేది. ఉగ్రదాడి నేపథ్యంలో మీడియా దృష్టి అంతా అటువైపు మళ్లడంతో, జేడీ వాన్స్ పర్యటన వివరాలు కొన్ని ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేశాకే చాలామందికి తెలిసింది.

# కర్రెగుట్టలపై రెండు రోజులుగా బాంబుల వర్షం..

మొదటి పేజి తరువాయి

ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దులో టెన్షన్ వాతావరణం కంటిన్యూ అవుతోంది. కర్రెగుట్టలపై రెండు రోజులుగా బాంబుల వర్షం కురిపిస్తున్నాయి కేంద్ర బలగాలు. మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారన్న సమాచారంతో హెలికాప్టర్లు, డ్రోన్లతో దాడులు చేస్తున్నారు. బీజాపూర్ అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు నక్కినట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. దాదాపు 1000 మంది మావోయిస్టులను సుమారు 20వేల మంది భద్రతా సిబ్బంది చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ ఉదయం ధర్మతాళ్లగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఘటనాస్థలంలో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వచ్చే కర్రెగుట్టల కేంద్రంగా అగ్రనేతలు, మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారనే సమాచారంతో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఈ ఆపరేషన్ చేపట్టారు.



కర్రెగుట్టలలో దాదాపు 1000 మంది మావోయిస్టులు దాగి ఉన్నట్లు సమాచారం. అగ్రనేత హిడ్మా నేతృత్వంలో వీరంతా అక్కడకు చేరినట్లు తెలుస్తోంది. వీరిలో కమాండర్ స్థాయి నేతలు, మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం వచ్చింది. దీంతో ఈ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. భీమవరంపాడు, పూజారీ కాంకేర్, పామేడు అటవీ ప్రాంతాల్లో కాల్పుల మోత మోగుతోంది. కూంబింగ్ నేపథ్యంలో కర్రెగుట్ట దండకారణ్యంలోని పలు గ్రామాలకు రాకపోకలను నిలిపివేశారు. రెండు రోజులుగా ఈ కూంబింగ్ కొనసాగుతోంది. మందుపాతరలు అమర్చామని ఇప్పటికే మావోయిస్టులు లేఖల ద్వారా ప్రకటించారు. ప్రజలు ఎవరూ అటవీ ప్రాంతంలోకి రావొద్దని హెచ్చరించారు. దీంతో గాలింపు అత్యంత అప్రమత్తంగా కొనసాగుతోంది. బుధవారం(ఏప్రిల్ 23) 3 వేల మందితో కూంబింగ్ చేపట్టగా.. గురువారం(ఏప్రిల్ 24) ఉదయం అదనంగా మరో 2 వేల మందిని రప్పించారు. దీంతో ఈ 5 వేల మంది భద్రతా సిబ్బంది కర్రెగుట్టల అటవీప్రాంతాన్ని చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. కర్రెగుట్టల ఏరియాను కలిపే గ్రామాలకు రాకపోకలను సైతం బలగాలు మూసివేశాయి. మరోవైపు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలంటున్న పౌరహక్కుల నేతలు కాల్పులు తక్షణం ఆపేయాలని డిమాండ్ చేస్తున్నారు. తాజా పరిణామాలతో ఏజెన్సీ గ్రామాల్లో భయానక వాతావరణం నెలకొంది.

# కుంభమేళా తరహాలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ జరగబోతుంది

మొదటి పేజి తరువాయి

వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రాంగణాన్ని పార్టీ శ్రేణులతో కలిసి గురువారం నాడు ఎమ్మెల్సీ కవిత పరిశీలించారు. కాంగ్రెస్‌ది చేతగాని ప్రభుత్వమని ప్రజలకు తెలిసిపోయిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో 16 పనులు కూడా కాలేదని విమర్శించారు. దేశానికే సేవలు అందించడానికి టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెందామని వివరించారు. పరిణితి చెందడం ప్రకృతి ధర్మమని అన్నారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా మారిందంటే అది ప్రజల కోరుకున్న రెవల్యూషన్ అని చెప్పారు. రజతోత్సవం ఎందుకు చేసుకుంటున్నారని కొంతమంది వెకిలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు అవాకులు, చెవాకులు, పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ నేతలు మాట్లాడే మాటలను ప్రజలు క్షమించరని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీలోని మహిళా నాయకత్వాన్ని పటిష్టం చేయడానికి కేసీఆర్ రోడ్ మ్యాప్ ఇచ్చారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ ప్రజల విజయాన్ని ప్రపంచానికి చాటడానికే బీఆర్ఎస్ రజతోత్సవ సభ అని చెప్పారు. తెలంగాణ అస్తిత్వం కోసం 2001లో కేసీఆర్ పడికిలి బిగించి ఉద్యమాన్ని మొదలుపెట్టారని గుర్తుచేశారు. ఉద్యమం మొదలుపెట్టినప్పుడు ఉత్పన్నమైన అన్ని అనుమానాలను కేసీఆర్ పటాపంచలు చేశారన్నారు. ఒక రక్తం చుక్క కూడా చిందించకుండా



రాష్ట్రాన్ని సాధించిన ధీరుడు కేసీఆర్ అని కొనియాడారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా గుండె ధైర్యంతో బీఆర్ఎస్ పార్టీని, తెలంగాణను కాపాడుతూ వచ్చారని అన్నారు. తెలంగాణ ఉట్టిగనే రాలేదు%ొ% కేసీఆర్ మేధస్సును కరిగిస్తే వచ్చిందని అన్నారు. తెలంగాణ రాజకీయ కుట్రలను చేధించి తెలంగాణ వాదాన్ని ప్రజల్లో నిలబెట్టారని అన్నారు. తెలంగాణ నవ యువకుల కోసం రజతోత్సవ సభ జరుగుతుందని స్పష్టం చేశారు. సభకు యువత పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కుంభమేళా తరహాలో రజతోత్సవ సభ జరగబోతుందని చెప్పారు. మహిళలకు నెలకు 2500, తులం బంగారం, స్కూటీలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన ప్రతీ ఒక్కరు సభకు రావాలని ఆహ్వానించారు. మహిళా సాధికారతకు కేసీఆర్ బాటలు వేశారని.. మున్సిపాలిటీల్లో, మార్కెట్ కమిటీల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారని.. బీసీ, ఎస్సీ, ఎస్టీ ఆడబిడ్డల కోసం ప్రతి జిల్లాలో హాస్టల్‌తో కూడిన డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేశారని తెలిపారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. మహిళలు భారీ ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. రైతులు గుండెలపై చేయి వేసుకొని పడుకునే పరిస్థితిని కేసీఆర్ సృష్టిస్తే.. కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెట్టి లక్షలాది ఎకరాలు ఎండిపోయేలా చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతులంతా గులాబీ దండులా రజతోత్సవ సభకు కదలిరావాలని కోరారు. తెలంగాణలోని ప్రజాస్వామ్యులంతా కూడా సభకు కదిలిరావాలని.. సోషల్ మీడియా సైనికులు కూడా హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## పరిపాలన వికేంద్రీకరణతో
# గ్రామాల అభివృద్ధి చెందుతాయి
### బూర్జ మండల ఉపాధ్యక్షులు బుడుమూరు సూర్యారావు




:ఆమదాలవలస నియోజకవర్గం : పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గురువారం బూర్జ మండల ఆఫీసులో మండల ఉపాధ్యక్షులు బుడుమూరు సూర్యారావు అధ్యక్షతన పంచాయతీరాజ్ దినోత్సవం కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల ఉపాధ్యక్షులు బుడుమూరు సూర్యారావుమాట్లాడుతూ స్థానిక స్వపరిపాలన, సామాజిక సాధికారిత, వికేంద్రీకరణతోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని, అలాగే స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ద్వారా మన శాసనసభ్యులు మరియు రాష్ట్రపియుసి చైర్మన్ కూన రవికుమార్ ఆమదాలవలస నియోజక వర్గాన్ని మండల, గ్రామస్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధికి కోట్ల రూపాయలతో ఉపాధి హామీ పథకం ద్వారా నియోజవర్గం మొత్తం అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు, బూర్జ మండల ఎంపీడీవో ఆర్ తిరుపతిరావు మాట్లాడుతూ, గ్రామాల్లో రక్షిత తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధి దీపాలు, రోడ్లు, కాలువలు ,పచ్చదనము, పౌర సేవలు, అందరికీ సమానంగా అందాలని తెలియజేశారు,అలాగే జడ్పిటిసి బి. రామారావు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ , బహిరంగ మల విసర్జన గ్రామాల్లో సక్రమంగా జరగాలని, అప్పుడే గ్రామాల అభివృద్ధి చెందుతాయని తెలియజేశారు, ఈవో ఆర్ డి పాత ని. విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో పి ఆర్ వన్ యాప్ డిజిటల్ పంచాయతీ ల ద్వారా గ్రామాల్లో పారిశుద్యము ,వాటర్ ట్యాంకుల నిర్వహణ, పన్ను వసూలు వంటివి ఆన్లైన్ ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని తెలియజేశారు, అలాగే కొల్లవలసి ఎంపీటీసీ విక్రం మాట్లాడుతూ, ప్రస్తుత గ్రామాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా పల్లెల అభివృద్ధి తెలియజేశారు, కార్యక్రమం తదనంతరము ఎంపీటీసీలను ,సర్పంచ్లను, సన్మానం చేయడం జరిగింది




## ఎస్.వి.ఎస్ స్కూల్
# విద్యార్థిని దుస్సాల్వతో సత్కరించి ఎమ్మెల్యే



:ఆమదాలవలస నియోజకవర్గం: ఆమదాలవలస పట్టణం లో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రాంగణం లో టీ 20 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను శాసన సభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవి కుమార్ ప్రారంభించారు. అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ నిన్న టెన్త్ క్లాస్ ఫలితాలును విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫలితాలు విడుదల విడుదల చేశారు. అయితే ఆ ఫలితాలలో ఆమదాలవలస పట్నంలో కాకుండా శ్రీకాకుళం జిల్లాలోనే 594 మార్కులు కే సాయి సిద్దు సాధించారు అని శ్రీకాకుళం జిల్లాలో మొదటి స్థానంలో ఎస్. వి.ఎస్ స్కూల్ నిలిచిందని అన్నారు. అలాగే 594 సాధించిన కే. సాయి సిద్దు కి స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ దుస్సాల్వతో సత్కరించి అభినందించారు. పాఠశాల డైరెక్టర్ కరెస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ అయిన పేడాడ.వెంకట ప్రతాప్ కుమార్ కి స్థానిక ఎమ్మెల్యే రవికుమార్ అభినందించారు.



## అంబేద్కర్ విగ్రహానికి
# పూలమాల వేసి లోపింటి తెజేశ్వర్రావు
### ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం ఎమ్మార్పీఎస్ నాయకులు



ఆమదాలవలస నియోజకవర్గం: ఆమదాలవలస నియోజకవర్గం యం ఆర్ పి యస్ తేదీ 24/04/2025న ఆమదాలవలస జూనియర్ కాలేజీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి చంద్రబాబు నాయిడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఈ కార్యక్రమం లో లోపింటి నారాయణరావు మాట్లాడుతూ 1995మొదలుకొని 2025వరకు వర్గీకరణ ఉద్యమానికి సహాయ సహకారాలు చంద్రబాబు నాయుడు అందించారు. అలాగే గతంలో 2000సంవత్సరం లో వర్గీకరణ చేసారని దాని వలన మాదిగలు చాలా లాభపడ్డారని అలాగే మంద కృష్ణ మాదిగ యం ఆర్ పి యస్ పోరాటాన్ని గల్లీ నుండి ఢిల్లీ వరకు విస్తృత పరిచారు. కీలకమైన దశలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమ లక్షాన్ని ఎస్సీ ల్లోని వెనుకబడిన కులాలుకు కూడా అందాలనే సంకల్పం తో సుప్రీమ్ కోర్ట్ లో 7గురు సభ్యుల ధర్మాసనాన్ని వేసి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేటట్లు సహకరించిన నరేంద్ర మోదీ కి తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పందించి వర్గకరణ అమలుపరుస్తున్నందుకు మా నాయకులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామాల్లో నియోజకవర్గం లో సంబరాలు చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో యం ఆర్ పి యస్ జిల్లా అధ్యక్షులు లోపింటి తెజేశ్వర్రావు, సవలాపురపు భాస్కర్రావు, టింగ రాజు ఎం యు ఓ, ఎచెర్ల మహాలక్ష్మి మాస్టారు, నవిరి గణేష్,గొంటి రాము,కంటిపాక పార్వతి,ఎచెర్ల వైకుంఠం, సవలపురపు రామారావు, కుర్మాన అశోక్,కుర్మాన గణేష్ మురపాక పండు,సవలపురపు శ్రీను,కుర్మాన రాజేశ్వర్రావు, సవలపురపు అప్పారావు, గుండు చిన్నారావు, లోపింటి కృష్ణ,నవిరి మధు,కుర్మాన, చంటి,మురళి ఆమదాలవలస పొందూరు బూర్జ మండలాల మాదిగ ప్రజలు పాల్గొన్నారు.

# కాశ్మీర్లో టెర్రరిస్టుల
### దాడికి నిజాంపేట్ క్రాస్ రోడ్ లో నిరసన కార్యక్రమం..



శేరిలింగంపల్లి జమ్ము కాశ్మీర్లో జరిగినటువంటి టెర్రరిస్టుల దాడులకు నిరసనగా శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని హైదర్ నగర్ డివిజన్ నిజాంపేట్ క్రాస్ రోడ్ లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ఎమ్మెల్సీ పాల్గొంటున్నారు. కావున జనసేన పార్టీ కార్యకర్తలు నాయకులు జనసైనికులు వీర మహిళలు మరియు అభిమానులు అందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు దశదిన కార్యక్రమం...



శేరిలింగంపల్లి: నిజాంపేట రోడ్ లో సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు దశదిన కార్యక్రమం జరిగింది,ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మరియు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారు హాజరయ్యారు.నాగరాజు చిత్రపటానికి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నాగరాజు జర్నలిస్టుగా తను నమ్మిన వృత్తి పట్ల నిబద్ధతతో వ్యవహరించారని కొనియాడారు.

### మలబార్ గోల్డ్ డైమండ్స్ చందానగర్ లో...
### 24 ఏప్రిల్ నుండి 02 మే 2025 వరకు
# మైన్" డైమండ్ షో




**తెలుగు జ్యోతి న్యూస్ ఏప్రిల్ 24 :** శేరిలింగంపల్లి: ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ తమ చందానగర్ షోరూంలో "మైన్ డైమండ్స్" షోని ప్రారంభించింది. మలబార్ గోల్డ్ డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబంధించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ చందానగర్ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మరియు మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు మీకు నచ్చి సొంతం చేసుకొనే విధంగా కేవలం మలబార్ గోల్డ్ చందానగర్ షోరూంలో 24 ఏప్రిల్ నుండి 02 మే 2025 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుంది, మెరుపులు చిందిస్తున్న పండుగ ఆఫర్లు గోల్డ్, అన్కట్ %డ% జెమ్ స్టోన్ ఆభరణాల తరుగు ఛార్జీలపై మరియు వజ్రాల విలువపై 25% వరకు తగ్గింపు పొందండి. అదనంగా, మీ అడ్వాన్స్ బుకింగ్తో ఒక వెండి నాణెం ఉచితంగా పొందండి. ఈ ఆఫర్ 2025 మే 4వ తేదీ వరకు మాత్రమే. నియమ, నిబంధనలు వర్తిస్తాయి , వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10% ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉంది. మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారం మరియు వజ్రాల పై 100 శాతం విలువ. నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐ డి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐ జి ఐ మరియు జి ఐ ఏ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

**మలబార్ గోల్డ్ డైమండ్స్ గురించి:**

విభిన్న వ్యాపార సమ్మేళనాలతో స్థాపించబడిన ప్రముఖ భారతీయ వ్యాపార సంస్థ మలబార్ గ్రూపు యొక్క ఫ్లాగ్షిప్ కంపెనీ మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్. భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్, నేడు 390కి పైగా షోరూములు, 14 హోల్సేల్ యూనిట్లు, కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు మరియు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ మరియు ఫార్ ఈస్ట్ వంటి 13 దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగి ఉన్నది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద జ్యూవెలరీ రిటైలర్లలో 6వ స్థానంలో నిలిచింది మరియు డెలాయిట్ యొక్క గ్లోబల్ పవర్స్ ఆఫ్ లగ్జరీ గూడ్స్ 2023 ర్యాంకింగ్లో 19వ స్థానం కైవసం చేసుకుంది.

# ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య....

### ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ను ప్రపంచ దేశాలు ఏకాకిని చేయాలి
### ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న వ్యక్తులను దేశం నుంచి తరిమేయాలి
### ఉగ్రవాద సంస్థలపై, పాకిస్తాన్ దుశ్చర్యలపై ఎలాంటి చర్యలు తీసుకున్నా కేంద్రానికి తమ సంపూర్ణ మద్దతు
### సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర




తెలుగు జ్యోతి న్యూస్ ఏప్రిల్ 24 : గచ్చిబౌలి: దేశ సరిహద్దు జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్య అని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. సగర సంఘం ఆధ్వర్యంలో గచ్చిబౌలి అంజయ్య నగర్ లో ఉగ్ర దాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తూ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ నరమేధం సృష్టిస్తున్న ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ను ప్రపంచ దేశాలు ఏకాకిని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 28 మంది పర్యాటకులను అతి దారుణంగా కాల్చి చంపి నర మేధం సృష్టించిన పాకిస్తాన్ తో భవిష్యత్తులో దౌత్య సంబంధాలను పెట్టుకోవద్దని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ ప్రభుత్వానికి భారతదేశం ఏ విధంగా కూడా సహకరించకూడదని అభిప్రాయపడ్డారు. ప్యాంట్లు విడిపించి మరీ హిందువులను గుర్తించి చంపడం అనేది ఈ దేశంలో ఉన్న హిందువులందరూ కూడా గ్రహించి ఇప్పటికైనా జాగృతం కావలసిన అవసరం ఉందని తెలియజేశారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు సహకరించే వ్యక్తులను గుర్తించి దేశం నుంచి తరిమేయాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల పై చేపట్టే ఎలాంటి కఠినమైన చర్యలకైన తమ సమాజం కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు చెన్నయ్య సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్ రాములు సగర, కోశాధికారి దిండి రామస్వామి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి సీతారాం సగర, సగర సంఘం అంజయ్య నగర్ ప్రధాన కార్యదర్శి గడ్డపార రవీందర్ సగర, కోశాధికారి రవికుమార్ సగర, రాష్ట్ర మహిళా సంఘం కార్యనిర్వాక కార్యదర్శి చంద్రకళ సగర, అంజయ్య నగర్ మహిళా సంఘం అధ్యక్షురాలు సిహెచ్ రాధా సగర, సంఘం సీనియర్ నాయకులు గౌని మన్యంకొండ సగర, అంజయ్య నగర్ యువజన సంఘం అధ్యక్షులు కెపి వెంకటేష్ సగర, ప్రధాన కార్యదర్శి గౌని సత్యం సగర తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ని కలిసిన శ్రీ లక్ష్మీ వెంకట నగర్, జనప్రియ వేస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు...
### సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ శ్రీకాంత్



శేరిలింగంపల్లి: మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీ వెంకట నగర్, జనప్రియ వేస్ట్ సిటీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. దీనిపై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సానుకూలంగా స్పందించడం జరిగినది ఈ సంధర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ లక్ష్మీ వెంకట నగర్, జనప్రియ వేస్ట్ సిటీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వాసులు కాలనీలలో పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై తమను కలవడం జరిగినదని, లక్ష్మీ వెంకట నగర్, జనప్రియ వేస్ట్ సిటీ కాలనీలలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని, కాలనీల ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు, డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పి ఏ సి ఛైర్మెన్ శ్రీ ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను విడతల వారిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని శ్రీకాంత్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకట నగర్ కాలనీ వాసులు శ్రీనివాసరావు, మోహన్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, శివ కోటేశ్వరరావు, జనప్రియ వేస్ట్ సిటీ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్, ఇమనియల్, ఇన్నారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రామలింగం గౌడ్, సోమిరెడ్డి, భాస్కర్ రావు, మల్లికార్జున్, శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## గురువారం బాలానగర్లోని
## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో సందడి



కూకట్పల్లి: ఏ బ్లాక్ అధ్యక్షుడు సీనియర్ నాయకుడు నాగిరెడ్డి మరియు మొహిసిన్ ల జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఇరువురు నాయకులకు జన్మదిన శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. పార్టీ పట్ల నిబద్ధతతో వ్యవహరించే మీలాంటి కార్యకర్తల వల్లే గెలుపు ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ముందుకు సాగుతుందని అభినందించారు.భవిష్యత్తులోను మీ సేవలు పార్టీకి అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో రైలు ఎండీకి
## నోటీసులు జారీ చేసిన తెలంగాణ హైకోర్టు



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు ఎండీకి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అడ్వకేట్ నాగూర్ బాబు దాఖలు చేసిన పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ ( పి ఐ ఎల్ ) ఆధారంగా, మెట్రో రైళ్లు మరియు స్టేషన్లలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్లను సవాల్ చేస్తూ ఈ చర్య తీసుకోబడింది. హైకోర్టు హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ ( హెచ్ఎంఆర్ఎల్ ) ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని బెట్టింగ్ యాప్స్ ప్రకటనలకు సంబంధించి పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ పిటీషన్లో హెచ్ ఎమ్ ఆర్ ఎల్ , దాని ఎండీ, చైర్పర్సన్ ఎ. శాంతి కుమారి, డైరెక్టర్లు జితేందర్, కె. ఇలంబరితి తదితరులను ప్రతివాదులుగా పేర్కొన్నారు. నాగూర్ బాబు తన పిటీషన్లో కొన్నిఆఫ్షోర్ బెట్టింగ్ ప్లాట్ఫారమ్ల ప్రకటనలు చట్టవిరుద్ధమని, ఇవి తెలంగాణ గేమింగ్ యాక్ట్ 1974, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ తదితర చట్టాలను ఉల్లంఘిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్లాట్ఫారమ్లు విదేశీ దేశాల నుండి నడుస్తున్నాయని, భారత్లో పనిచేయడానికి అనుమతి లేదని వాదించారు. అంతేకాక, ఈ ప్రకటనలు యువతను చట్టవిరుద్ధ బెట్టింగ్ వైపు ఆకర్షిస్తున్నాయని, దీనివల్ల ఆర్థిక నష్టాలు, కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలు కూడా సంభవిస్తున్నాయని ఆరోపించారు. హైకోర్టు ఈ విషయంపై విచారణ జరిపి, తదుపరి విచారణను సోమవారం (ఏప్రిల్ 28, 2025)కి వాయిదా వేసింది. అదనంగా, పిటీషనర్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈ డి )తో ఈ బెట్టింగ్ ప్లాట్ఫారమ్ల ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తు చేయాలని, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ)తో బోర్డు డైరెక్టర్లపై విచారణ జరపాలని కోరారు.

## తెలంగాణలో వడదెబ్బతో ఒకే రోజు 11 మంది మృతి
### తెలంగాణలో రోజురోజుకు పెరుగుతున్న ఎండ తీవ్రత.. నిర్మల్ జిల్లాలో అత్యధికంగా 45.2 డిగ్రీల ఉష్ణోగ్రత...
### 24 గంటల్లో ఎండ తీవ్రతకు ప్రాణాలు కోల్పోయిన 11 మంది

ఖమ్మం జిల్లాలో ముగ్గురు, పెద్దపల్లి జిల్లాలో ఒకరు, ఆసిఫాబాద్ జిల్లాలో ఒక్కరు, సూర్యాపేట జిల్లాలో ఒక్కరు, నిర్మల్ జిల్లాలో ఒక్కరు, కరీంనగర్ జిల్లాలో ఒక్కరు, వరంగల్ జిల్లాలో ఒక్కరు, జనగామ జిల్లాలో ఒక్కరు, ములుగు జిల్లాలో ఒక్కరు ఎండ తీవ్రతను తట్టుకోలేక మృత్యువాత పడుతున్నారు, ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలను హెచ్చరిస్తున్న వాతావరణ శాఖ అధికారులు.

## అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా
## దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదాం
### మైదం శెట్టి రమేష్



శేరిలింగంపల్లి: అమరవీరుల- అమరజీవుల వారోత్సవ సభ ఎం సిపిఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో పోగుల ఆగయ్య నగర్ లో గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్ అధ్యక్షతన కామ్రేడ్ పోగుల ఆగయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కామ్రేడ్ మైదం శెట్టి రమేష్ మాట్లాడుతూ ఎంసిపి ఐ (యు) వ్యవస్థాపక నేతల్లో ఒకరిగా వరంగల్లు పీడిత ప్రజల ఉద్యమాలలో ముందుండి ఉద్యమాలు నిర్మిస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా రైతు ఉద్యమ నేతగా పనిచేస్తూ భూస్వామ్య నరహంతక గుండాలకు సింహ స్వప్నమైన కామ్రేడ్ పోగుల ఆగయ్య నరహంతకుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయి 32 సంవత్సరాలు అవుతుంది అని అన్నారు. ఎం సిపిఐ (యు ) రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలుగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మద్ది కాయల లక్ష్మక్క,ఓంకార్ సహచరినిగా కార్యకర్తలను కడుపులో పెట్టుకొని అమ్మలకు అమ్మగా నీ త్యాగం నేటితరాలకు ఆదర్శమన్నారు వరంగల్ జిల్లాలో నరహంతకుల చేతుల్లో 159 మంది కార్యకర్తలను బలి తీసుకున్నారని అన్నారు ఎంసీపీ ఐ (యు) నాయకత్వంలో ప్రతి కార్యకర్త ఎర్రజెండా అని ఎత్తుకొని ముందుకు సాగాలని అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఉద్యమాలు నిర్మాణం చేయాలని యం సి పి ఐ (యు) పార్టీని బలోపేతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్, పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు తాండ్ర కళావతి, అంగడి పుష్ప, పల్లె మురళి పి భాగ్యమ్మ,కర్ర దానయ్య,పార్టీ నాయకులు బి శంకర్,మహిళా సంఘం నాయకులు జి శివాని, వి అనిత, సుల్తానా బేగం, అమీనా బేగం,శ్రీలత, చైతన్య తదితరులు పాల్గొన్నారు

## ఎన్ ఎన్ రెడ్డి టెక్స్ టైల్స్ మెయిన్స్ బోటిక్ వారి
## ఆధ్వర్యంలో శ్రీవారి చలివేంద్రం ప్రారంభోత్సవం
### "జలం జీవం" - నీరే జీవకోటికి ఆధారం.... బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి బాపూనగర్ ఎన్.ఎన్.రెడ్డి టెక్స్టైల్స్ మెయిన్స్ బోటిక్ వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శ్రీవారి చలివేంద్రం కార్యక్రమం నిర్వహిస్తారు.ఈ చలివేంద్ర ప్రారంభోత్సవం కార్యక్రమానికి విచ్చేసిన బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ ప్రోపరేటర్ కుశల్ సింహారెడ్డి వారి స్టాంప్ మౌలానా నర్సింగ్ రావు మరియు నేతాజీ నగర్ కాలనీవాసులు కె నరసింహ యాదవ్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్ సూర్య చంద్ర రెడ్డి మరియు ఎక్స్పైడ్ బ్యాటరీ సర్వర్ కపిల్ చిట్ఫండ్ గ్రూప్ ఆఫ్ మేనేజర్స్ యాదవ్ రెడ్డి మొగ్రి సత్తయ్య, అశోక్, రమేష్, దేవేందర్, కృష్ణ, ఓంకార్, రాఘవేందర్, రాజ్ కుమార్, కిషన్, కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ప్రాణకోటికి నీరే ఆధారం నీరు లేనిదే జీవం లేదు.మంటల మండుతున్న ఎండల్లో బాటసారులకు తాగునీరు అందిస్తున్నటువంటి కుశలసింహారెడ్డి కి అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం కలిగి ఉండాలి అని అన్నారు.ప్రతి యేటా ఈ కార్యక్రమం నిర్వహిస్తూ ఎంతో మంది దాహార్తిని తీరుస్తూ వారి నుంచి ఆశీస్సులు అందుకుంటూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించాలని మీకు ఈ అద్భుత కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నందుకుగాను ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సకల కోటి జీవులకు ఆహారం వేరు కావచ్చు కానీ దాహానికి మాత్రం నీరు కావాలి. అట్టి నీరును వృధా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనదని అన్నారు.



# సంపాదకీయం

## నారాయణబాబు కవిత్వ ఆల్కెమీ

"కవిత్వం ఒక ఆల్కెమీ, దాని రహస్యం కవికే తెలుసును" అని దేవరకొండ బాల గంగాధర తిలక్ ప్రకటిస్తూ ఓ నలుగురు కవుల పేర్లు ఇచ్చాడు. కానీ కవిత్వాన్ని ఆల్కెమీ (రసచర్య) చేయగల తెలుగుకవి శ్రీరంగం నారాయణబాబు మాత్రమే! తన కాలం నాటి భావకవులు రాత్రి ఆకాశాన్ని పూలతోటగాను, నక్షత్రాలను పూలుగాను వర్ణన చేశారు. నారాయణబాబు "నల్లని త్రాచుకోరలు/ తెల్లని మశూచి కుండలు/ గగనమ్మున చుక్కలు" అని రాయగలిగాడు. తానూ, శ్రీశ్రీ తొలినాళ్లలో భావకవిత్వాన్ని రాశామని, అనంతర కాలంలో దానిని తామే విసిరికొట్టామని నారాయణబాబు అన్నాడు. పురిపండా అన్నట్లు "తొలిదినాల్లో నారాయణబాబు అచ్చమైన భావకవి. కట్టుబడిలో, జుత్తులో, వేషంలో కూడా!" కవిత్వంపై నారాయణబాబు తన అభిప్రాయాన్ని ఇలా ప్రకటించాడు: "కవిత్వమంటే అతి మృదులమైనదీ, బహుసరళమైనదీ, మందుగుండులాంటిదీ. జాగ్రత్త! ఖబడ్దార్! సాంద్రతరమైన నిబిడమైన భాషావిపిన విటపీ వీథుల గంభీరత కాదుబీ గుబురులు గుబురులుగా గుమిగూడిన పాదపశ్యామల పత్రాళిలో అలముకొంటున్న నీరవ నీరంధ్ర భయదాంధకార జీమూతాళి!" 1930-%50 సంవత్సరాల నడుమ నారాయణబాబు రాసిన నలభై కవితల్ని ఆరుద్ర 1972లో 'రుధిరజ్యోతి' కవితా సంపుటిగా ముద్రించాడు. 47 ఏళ్ళ తరువాత 2019లో ఈ పుస్తకాన్ని విజయనగరం నుండి ఎన్. కె. బాబు పునర్ముద్రించాడు. 'కపాలమోక్షం' కవితలో శివుని తపస్సును ఉగ్రంగా, స్వభావసిద్ధంగా వర్ణిస్తాడు నారాయణబాబు. మునులూ, ప్రాణులూ శివుడిని తపస్సు వీడమని ప్రార్థిస్తారు. కళ్ళు తెరిచేసరికి చేతి లోని బ్రహ్మకపాలం నశించిపోతుంది. భిక్షాపాత్రగా కపాలం కావాలని "పటపట పళ్ళు కొరికినాడు" శివుడు. "తురకల గోరీలందున/ క్రైస్తవుల సమాధులందున/ హిందూ శ్మశానవాటుల/ కపాలములు వికవిక నవ్వినవి" అంటాడు. ఔను! మతం మానవులకే గాని, కపాలాలకు లేదు కదా! అదే సమయంలో భగత్ సింగ్‌ను ఉరితీస్తారు. "భారతవీరుని/ కపాల మొక్కటి/ కపర్ది చేతిని/ రివ్వున వాలింది" అని రాస్తాడు నారాయణబాబు, భగత్ సింగ్ పేరు చెప్పకుండానే! శివుని కంటి మంటకు చేతిలోని బ్రహ్మకపాలం నశిస్తే దాని స్థానంలో దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ పుర్రె చేరిందట. దేశభక్తుని పుర్రె బ్రహ్మకపాలం కంటే గొప్పదని ధ్వనిస్తోంది కదూ! పౌరాణిక ఇతివృత్తాన్ని నేరుగా తీసుకొని, ఆధునిక సంఘటనకు ముడిపెట్టి గొప్ప ఫలితాన్ని సాధిస్తాడు. ఈ కవిత చదివిన రోణంకి అప్పలస్వామి "నారాయణబాబు కవనం మన్ను నుంచి మానవులను సృష్టిస్తుంది," అన్నాడు. "వెయ్యేళ్ళ తెలుగు కవితా భవనానికి నారాయణబాబు ఈ 'కపాలమోక్షం' ద్వారా ఒక ఆధునిక కవితా గవాక్షాన్ని ఆవిష్కరించాడు" అని విశ్లేషిస్తాడు సోమసుందర్. 'ఊరవతల' కవితలోని ఈ పంక్తులను చూడండి: "పోయిన ఆ యేటి నవ్వే/ పుక్కిట నెమరేసుకుంటు/ గండశిల నీడ లోన/ కనుమోడ్చెను/ గార్దభస్వామి" %-% ఇక్కడ కవి ఎండిన సెలయేరును వర్ణిస్తున్నాడు. కెరటాల పొంగును ఏటి నవ్వుగా ఉత్ప్రేక్షించాడు. ప్రస్తుతం ఏరు ఎండిపోయింది. ఆ పొంగును గాడిద తన నోటి నురుగుగా నది గతకాలపు ఉచ్ఛ స్థితిని నెమరు వేసుకుంటుందట. "బ్రహ్మజెముడు కంచె మధ్య/ పూర్ణిమ సంధ్యల్లోన/ గడియైనా ఉదయాద్రిని/ రుధిరజ్యోతై వెలిగే జాబిల్లి/ మృతశరీర ఆక్రమణ/ ఘటాకాశ అరుణారుణ/ రక్తసిక్త మోముతోడ.. గాజుకళ్ళ పురిటి పిల్ల!" తల్లిచే పారేయబడ్డ రక్తసిక్త పురిటిపిల్లను రుధిరజ్యోతై వెలిగే జాబిల్లిగా ఊహ చేయడం నారాయణబాబుకే తెలిసిన విద్య. "శ్రీశ్రీ కవిత ఛందస్సుల జలపాత వేగంతో ఉరకలిడి బాహ్యస్వరూపంతో పాఠకుణ్ణి లోగొంటే, నారాయణబాబు కవిత సెలయేటి మార్దవంతో పఠిత హృదయంలో చేరి అనంత భావజాలాన్ని ప్రేరేపుతుంది," అని సోమసుందర్ తీర్పునిస్తాడు. "రుధిర జ్యోతిర్/ జ్వలనా లలనా/ ప్రియుండ!/ విప్లవ ఋషిని/ విద్రోహ కవిని," అని రాస్తాడు నారాయణబాబు. రుధిరజ్యోతిర్జ్వలనాన్ని లలనతోను, ఋషిని విప్లవంతోనూ సంపర్కం చేయించి, కొత్తదైన రసాయన చర్యను కలిగిస్తాడు. పాఠకుల మనసుల్లో భావాన్ని గింగిర్లు కొట్టిస్తాడు. 'విద్రోహం' అనే పదం నజ్రుల్ ఇస్లాం ప్రభావంలో నారాయణబాబు రాశాడు. 1930ల్లో బంగ్లా మహాకవి నజ్రుల్ ఇస్లాం, హరీంద్రనాథ ఛటోపాధ్యాయల ప్రభావం దేశమంతటా ప్రసరించింది. "భారతీయ సంప్రదాయం ఇతని కవితలో చక్కగా జాలు వారుతూ ఉంటుందిబీ అధివాస్తవికత ఉందంటారే గాని నారాయణబాబు సర్రియలిస్టు కాదు. చివరికి 'మౌన శంఖం' అనే ఒక్క సర్రియలిస్టు కవిత రాశాడు. అంతే!" అని రోణంకి అప్పలస్వామి చెప్పిన మాటలు అక్షరసత్యాలు. ప్రాచీన సాహిత్యంలో శ్రీకృష్ణదేవరాయల వారి 'ఆముక్తమాల్యద' కావ్యం ఎలాంటిదో, ఆధునిక సాహిత్యంలో నారాయణ బాబు 'రుధిరజ్యోతి' అలాంటిది. "పలికితుత్ప్రేక్షోపమలు"

## కత్యాచార్యుల పేటలో గ్రామసభ




ఆమదాలవలస నియోజకవర్గం: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కత్యాచార్యుల పేటలో గ్రామసభ స ర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బం ది గ్రామానికి అవసరమైన పనులను ప్రతిపాద నలు చేశారు. ప్రధానంగా కాలువలతో కూడిన సిమెంట్ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం సు ముకత వ్యక్తం చేసిన తరుణంలో సచివాలయ సిబ్బంది ఆ దిశగా ప్రతిపాదనలు చేశారు. రహ దారులు కనీసం 12 అడుగులు వెడల్పు ఉండా లని ఆ దిశగా ఆస్తులు ఆమోదం తెలుపుతూ తీర్మానం చేయాలని ప్రతిపాదించారు. గ్రామ అభి వృద్ధికి గ్రామసభలు ఉపకరిస్తాయని వివరించా రు.

# మళ్లీ ఉగ్ర కాండ!




ఊరు తెలియదు, పేరు తెలియదు... ఎవరో, ఎక్కడివారో అసలే తెలియదు. తమ ప్రాంతం కాదు... భాష కాదు. అలాంటివారిని నిష్కారణంగా, నిర్దయగా కాల్చి చంపడం హేయం, దారుణం. కశ్మీర్‌లోని పహల్గావ్ సమీపంలోని బైసారన్ పట్టణంలో పర్యాటకులపై విరుచుకుపడి 28 మందిని పొట్టనబెట్టుకున్న ఉగ్రవాదులు అక్షరాలా మానవాకార మృగాలు. భయకంపితులు తమకు తాము ధైర్యం తెచ్చుకోవటానికి సాగించే క్రూర చర్యే బీభత్సమని మార్క్సిస్టు సిద్ధాంతవేత్త ఫ్రెడరిక్ ఏంగెల్స్ అంటాడు. వీళు నిజంగా భీరువులు. పొరుగు దేశం చేతుల్లో పావులు. ఈ ఘోరానికి ఎంచుకున్న సమయం, సందర్భం గమనిస్తే ఇది యాదృచ్ఛికంగా, చెదురుమదురుగా జరిగిన దాడి కాదని స్పష్టంగా తెలుస్తుంది. మన దేశంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబ సమేతంగా పర్యటిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇస్లామిక్ ప్రపంచంలో అత్యంత పలుకుబడి కలిగిన సౌదీ అరేబియా పర్యటనకెళ్లారు. అంతర్జాతీయంగా అందరి దృష్టీ పడాలంటే ఇంతకన్నా మెరుగైన సమయం లేదని వీరిని వెనకుండి నడిపించిన పాకిస్తాన్‌లోని సూత్రధారులు అనుకున్న పర్యవ సానంగానే ఈ దారుణం చోటుచేసుకుంది. దాడికి తెగబడిన ఏడుగురూ సైనిక దుస్తుల్లో ఆ ప్రాంతంలోకి చొరబడ్డారని, వారిలో దాదాపు అయిదుగురు పాకిస్తానీ పౌరులేనని అంటున్నారు. ఈ దాడిని కేంద్రం చాలా తీవ్రంగా తీసుకున్నదని ప్రధాని అర్ధంతరంగా తన సౌదీ పర్యటనను రద్దు చేసుకుని రావడాన్ని గమనిస్తే అర్థమవుతుంది. మోదీ నేతృత్వంలో భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ బుధవారం హుటాహుటిన సమావేశమైంది. కాల్పుల్లో గాయపడినవారూ, తప్పించుకున్నవారూ చెబుతున్న కథనాలు హృదయ విదారకంగా ఉన్నాయి. పెళ్లయి కేవలం ఆరు రోజులే అయిన జంటను ఆ దుర్మార్గులు లక్ష్యంగా ఎంచుకుని భర్తను కాల్చిచంపటం ఎలాంటి వారికైనా కంటతడి పెట్టిస్తుంది. తమ దురంతాన్ని ప్రధానికి చెప్పుకోవాలని, అందుకే ప్రాణాలతో విడిచిపెడుతున్నా మని నవవధువుతో వారు చెప్పిన తీరు గమనిస్తే ఉన్మాదం ఏ స్థాయిలో ముదిరిందో తెలుస్తుంది. ఒక ప్రాంతాన్ని బలప్రయోగం ద్వారానైనా సొంతం చేసుకోవాలని, దానిపై సర్వహక్కులూ తమకే ఉన్నాయని ఒక దేశమైనా, ఒక ముఠా అయినా భావించటం ఆశ్చర్యం కలిగిస్తుంది. సాధా రణ పౌరులను లక్ష్యంగా ఎంచుకుని సంహరిస్తే మందీమార్బలంవున్న ప్రభుత్వం లొంగిపోతుంద నుకోవటం పిచ్చితనమని ఈ ఉన్మాదులూ, వీరి వెనకుండి ప్రోత్సహిస్తున్నవారూ గ్రహించలేక పోతున్నారు. ఈ మధ్యే పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఆసిమ్ మునీర్ కశ్మీర్ తమ కంఠనాళమని, దాన్ని మరిచిపోయే లేదా విడనాడే ప్రసక్తేలేదని ప్రకటించారు. కానీ ఈ దుస్సంఘటన జరిగిన వెంటనే దీనితో తమకు సంబంధం లేదంటూ పాత పాటే అందుకున్నారు. తాను పెంచి పోషించిన విష సర్పం తననే కాటేస్తున్న ఉదంతాలున్నా పాక్ మూర?ంగా ప్రవర్తిస్తోంది. ఉగ్రవాదుల మతిమాలిన చర్యలకు అక్కడి సమాజం మద్దతు లేదని బుధవారం వెలువడిన పత్రికలు చూస్తేనే తెలుస్తుంది. అక్కడి పత్రికలన్నీ ముష్కరుల దురంతానికి నిరసనగా నల్లటి కాగి తంపై తెల్లటి అక్షరాలతో మొదటి పేజీని నింపాయి. పాలక పక్షానికి నేతృత్వం వహిస్తున్న నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, హురియత్ కాన్ఫరెన్స్‌తోపాటు పౌర సమాజం మొత్తం దాడిని ముక్తకంఠంతో ఖండించింది. పర్యాటకులపై ఈ స్థాయిలో విరుచుకుపడటం 2012 తర్వాత ఇదే మొదటిసారి. ఆ సంవత్సరం బిజ్‌బెహరా ప్రాంతంలో ఉగ్రవాదులు మహారాష్ట్ర నుంచి వెళ్లిన నలుగురు మహిళా పర్యాటకులను పొట్టన బెట్టుకున్నారు. అంతకుముందు పహల్గామ్‌లో 2000 సంవత్సరంలో తీర్థ యాత్రల కోసం వచ్చిన 32 మంది ప్రాణాలు తీశారు. ఆ తర్వాత ఇదే పెద్ద దాడి. జమ్మూ%-%కశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తిని 2019 ఆగస్టులో కేంద్రం రద్దు చేసిన నాటినుంచీ తీసుకున్న చర్యల వల్ల అక్కడ పరిస్థితులు మెరుగు పడుతున్నాయన్న అభిప్రాయం అందరిలో కలిగింది. కానీ అదంతా నిజం కాకపోవచ్చని అడపా దడపా జరుగుతున్న సంఘటనలు నిరూపిస్తూనే ఉన్నాయి. అందుకే భద్రతా దళాలు మరింత అప్రమత్తంగా ఉండాల్సింది. ఇటీవల జరిగిన దాడుల్లో కూలిపనుల కోసం వెళ్లే స్థానికేతరులను ఉగ్రవాదులు లక్ష్యంగా ఎంచుకున్నారు. కానీ మంగళవారం నాటి ఘటన తీరు గమనిస్తే వారి వ్యూహం మారిందన్న అభిప్రాయం కలుగుతుంది. కశ్మీర్‌లో ఉగ్రవాదం కోరలు పీకామని, ఇక అక్కడేం చేయలేక జమ్మూ ప్రాంతంలో మిలిటెంట్లు తమ ప్రతాపాన్ని చూపిస్తున్నారని ఈమధ్యే జమ్మూ, కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా అన్నారు. ఉగ్రవాదం ఎప్పుడు పడగవిప్పి బుసలు కొడుతుందో అంచనా వేయటం సులభం కాదు. కొన్ని మీడియా సంస్థల కథనాల ప్రకారం పర్యాటకులపై దాడి జరిగే అవకాశం వున్నదని నిఘా సంస్థలు హెచ్చరించాయి. అదే నిజమైతే లోటుపాట్లకు కారకులైనవారిపై కఠినంగా చర్య తీసుకో వాల్సిన అవసరం వుంది. అందాల కశ్మీరాన్ని తనివితీరా చూడాలని, స్థానిక రుచులను ఆస్వాదించి అక్కడి సంస్కృతిని ఆకళింపు చేసుకోవాలని దేశం నలుమూలల నుంచీ అనేకమంది నిత్యం అక్కడికెళ్తున్నారు. ఇప్పుడు ఉగ్రదాడిలో మరణించినవారిలో కూడా భిన్న రాష్ట్రాలకు చెందిన వారున్నారు. దాడికి దిగిన ముఠా సభ్యులు ఎటునుంచి వచ్చారో తెలుసుకోవటం, వారిని సజీవంగా పట్టుకుని విషయాలు రాబట్టడం, అంతర్జాతీయంగా పాక్ నిజస్వరూపాన్ని చాటడం అత్యవసరం. దేశం మొత్తం ఏకమై ఉగ్రవాదాన్ని

# ఊరిస్తున్న వాన్స్ టూర్



అమెరికా విధించబోయే సుంకాల గురించి మనతో సహా ప్రపంచమంతా బెంబేలు పడుతున్న వేళ, అక్కడ చదివే మన విద్యార్థులు, వృత్తిగత నిపుణులు వీసా సమస్యలతో సతమతమవుతున్న వేళ నాలుగు రోజుల వ్యక్తిగత పర్యటన కోసం ఆ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబ సమేతంగా సోమవారం మన గడ్డపై అడుగుపెట్టారు. అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు ఎంతో ఇష్టుడైన నేత కనుక ఆయన ద్వారా కొన్ని సమస్యలైనా పరిష్కారమవుతాయన్న విశ్వాసం మన దేశానికున్నట్టుంది. అందుకే కావొచ్చు... ప్రోటోకాల్స్ పక్కనబెట్టి మరీ ఆయనకు ఘనస్వాగతమిచ్చారు. మారిన పరిస్థితుల రీత్యా అమెరికాతో కొత్తగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడం మన దేశానికి తప్పనిసరి. ఇప్పటికే ఆ విషయంలో ఇరు దేశాల మధ్యా సంప్రదింపులు సాగుతున్నాయి. ఒప్పందాలకు సంబంధించి అనుసరించాల్సిన విధివిధానాలు ఖరారయ్యాయని ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయిన తర్వాత వాన్స్ ప్రకటించారు. దాదాపు 60 దేశాలపై సుంకాలను భారీ యెత్తున పెంచుతూ ఈ నెల 2 నుంచి అమల్లోకొస్తాయని ప్రకటించిన ట్రంప్, ఆ తర్వాత 90 రోజుల పాటు నిలిపివేశారు. కేవలం చైనాపై మాత్రమే అవి కొనసాగుతున్నాయి. పాత ఒప్పందాల స్థానంలో కొత్తవి కుదుర్చుకోవటం, తమకు మరింత మేలు కలిగేలా చేసుకోవటం ట్రంప్ ధ్యేయం. అందుకోసమే మూడు నెలల కొత్త గడువు విధించారు.నాలుగేళ్ల క్రితం రిపబ్లికన్ పార్టీకీ, ప్రత్యేకించి ట్రంప్‌కూ తీవ్ర వ్యతిరేకి అయిన జేడీ వాన్స్ ట్రంప్ తొలి దశ పాలనలోనే ఆయనకు మద్దతుదారుగా మారారు. గడచిన వంద రోజులుగా ఉపాధ్యక్షుడిగా ఆయన వ్యవహార శైలి గమనిస్తే రిపబ్లికన్ పార్టీలో ఆయన ముమ్ముందు కీలకపాత్ర పోషించే అవకాశాలున్నాయని సులభంగానే చెప్పొచ్చు. ఆ మితవాద పక్షానికి ఆయన సరికొత్త స్వరంగా మారారు. ట్రంప్‌ను ఏయే అంశాల్లో ఇంతవరకూ వాన్స్ ఒప్పించారన్నది ఎవరికీ తెలి యదుగానీ... ఆయన విజన్‌ను తు.చ. తప్పకుండా పాటిస్తున్న నేతగా ఇప్పటికే నిరూపించు కున్నారు. మ్యూనిక్ భద్రతా సదస్సు సందర్భంగా ఉక్రెయిన్ యుద్ధం విషయంలో మారిన అమెరికా వైఖరిని నిక్కచ్చిగా చెప్పటంలో వాన్స్ విజయం సాధించారు. యూరప్ దేశాలు నొచ్చుకున్నా ఆయన ఖాతరు చేయలేదు. బ్రిటన్ విధానాలను దుయ్యబట్టారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని మందలిస్తున్న ట్రంప్‌తో గొంతు కలిపారు. గ్రీన్‌ల్యాండ్‌ను కొనితీరాలన్న ట్రంప్ అభిమతానికి అనుగుణంగా చెప్పాపెట్టకుండా కుటుంబ సమేతంగా వాన్స్ అక్కడికెళ్లారు. ప్రస్తుతం రక్షణ, విదేశీ వ్యవహారాలు డెన్మార్క్‌కు అప్పగించటం మినహా ఇతరత్రా స్వయం ప్రతిపత్తిని అనుభవిస్తున్న గ్రీన్‌ల్యాండ్‌కుగానీ, డెన్మార్క్‌కుగానీ ఈ ప్రతిపాదన ఇష్టం లేదు. ట్రంప్ మాదిరే స్వేచ్ఛా వాణిజ్యాన్ని, ఉదారవాద ఆర్థికవిధానాలనూ, భారీ వలసలనూ వాన్స్ తీవ్రంగా వ్యతిరేకిస్తారు. వాన్స్ అంటే వల్లమాలిన అభిమానం ఏర్పడటానికి ట్రంప్‌కు చాలా కారణాలున్నాయి. వాన్స్ లోని రచనా శక్తి అందులో ఒకటి. ఒకప్పుడు తనను 'అమెరికన్ హిట్లర్' అన్నా దాన్నంతటినీ మరిచి పోయే స్థాయిలో వాన్స్ ఆత్మకథాత్మక నవల 'హిల్‌బిల్లీ ఎలిజీ' ట్రంప్‌ను కట్టిపడేసింది. 2022లో ఆయనను ఒహాయో సెనెటర్‌ను చేయటమేగాక, అందరి అంచనాలనూ తలకిందులు చేస్తూ ఉపాధ్యక్ష అభ్యర్థిగా నిర్ణయించటానికి కూడా ఆ నవల ఉపకరించింది. శ్వేతజాతి అమెరికన్ జనాన్ని కూడగట్టడంలో, డెమాక్రాట్ల ఏలుబడిలో జరిగిన అన్యాయాలను ఏకరువు పెట్టడంలో ట్రంప్‌కు వాన్స్ నవల తోడ్పడిందని చెప్పాలి. పర్వత ప్రాంతాలను ఆనుకుని వుండే మారుమూల ప్రాంతాల్లో అక్షరాస్యతకూ, అభివృద్ధికీ దూరంగా వుండే శ్వేతజాతి అట్టడుగు వర్గాల జీవితాన్ని ఆ నవలలో వాన్స్ చిత్రీకరించారు. అరకొర పనులతో, అర్థాకలి బతుకులతో వెళ్లబుచ్చే జనాలను నేరుగా చూసిన ఆ ప్రాంతవాసిగా వాన్స్ దాన్ని ప్రభావవంతంగా చెప్పగలిగారు. ఆ అట్టడుగు జనం గురించి ట్రంప్ ఎంత మాట్లాడినా నవలలో వాన్స్ చిత్రించిన జీవితానుభవం ట్రంప్‌కు లేదు. అది తెలుసుకున్నాక ఆయన మరింతగా ఆ వర్గంలోకి చొచ్చుకుపోగలిగారు. అందుకే కావొచ్చు... ట్రంప్‌కు వాన్స్ అంటే ప్రత్యేకాభిమానం ఏర్పడింది. అలాగని ఆయనను తన వారసుడిగా ప్రకటించదల్చుకోలేదు. మూడోసారి అధ్యక్ష పదవికి పోటీ చేయటాన్ని రాజ్యాంగం నిరాకరిస్తున్నా, దాన్ని ఎలాగోలా మార్చి మరోసారి ఆ పీఠాన్ని అధిష్ఠించాలని ట్రంప్ కలలుగంటున్నారు. అదెంతవరకూ కుదురుతుందో భవిష్యత్తే తేల్చాలి. అసాధ్యమైతే మాత్రం ట్రంప్ మొదటి ఎంపిక వాన్సే కావొచ్చు.గత ఆర్థిక సంవత్సరంలో ఇరు దేశాల వాణిజ్యం విలువ 12,920 కోట్ల డాలర్లు. మన నుంచి అమెరికా నిరుడు 8,740 కోట్ల డాలర్ల సరుకును దిగుమతి చేసుకుంది. మూడు నెలల తర్వాత మనపై 26 శాతం సుంకాలు విధిస్తే అక్కడి మార్కెట్‌లో మన సరుకుల ధర పెరిగి డిమాండ్ పడి పోవచ్చు. అందుకే ద్వైపాక్షిక చర్చలు అత్యవసరమయ్యాయి. తమను నష్టపరిచే విధంగా అమెరికాతో ఎవరైనా ఒప్పందం చేసుకుంటే ప్రతిచర్యలు తీసుకోవాల్సి వస్తుందని చైనా హెచ్చరించగా... ఆ దేశంతో పరిమిత వాణిజ్యమే నెరపాలని ప్రపంచ దేశాలకు ట్రంప్ చెబుతున్నారు. ఇది ముదిరితే పరిస్థితులు మరింత సంక్లిష్టంగా మారొచ్చు. వర్తమాన అంతర్జాతీయ పరిస్థితుల్లో దౌత్యం తాడు మీది నడక లాంటిది. దాన్ని విజయవంతంగా పరిపూర్తి చేయటం అంత సులభమేం కాదు.గట్టిగా

# ఈసారి 'మహా' వంతు!




ఏదేమైనా హిందీని అందరికీ నేర్పించి తీరాలన్న సంకల్పం ఎలాంటి మలుపులు తిరుగుతుందో మహారాష్ట్రలో తాజాగా రాజుకుంటున్న వివాదాన్ని చూసైనా బీజేపీ తెలుసుకోవాలి. వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కావొచ్చు... దూకుడు ప్రదర్శిస్తున్న బీజేపీని ఇరకాటంలో పెట్టాలని కావొచ్చు హిందీని బలవంతంగా రుద్దే విధానాన్ని అంగీకరించబోమని ప్రకటించి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ దక్షిణాదిన దుమారం రేపారు. స్థానిక భాషతోపాటు ఇంగ్లిష్, మరేదైనా భాష ప్రాథమిక స్థాయిలో తప్పనిసరి చేసే నూతన విద్యావిధానాన్ని కేంద్రం తీసుకొచ్చిన నేపథ్యంలో స్టాలిన్ దాన్ని తప్పుబట్టారు. అదింకా పూర్తిగా చల్లారక మునుపే మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆ రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఒకటో తరగతి నుంచి అయిదో తరగతి వరకూ మూడో భాషగా హిందీని తప్పనిసరి చేయటమే ఆ నిర్ణయం సారాంశం. ఇంతవరకూ ప్రాథమిక స్థాయిలో తప్పనిసరి భాషలు మరాఠీ, ఇంగ్లిష్ మాత్రమే. కానీ జాతీయ విద్యావిధానం చెబుతున్నట్టు 'ఏదైనా మరో భాష' కూడా తప్పనిసరి గనుక హిందీని ఆ రెండింటితో జత చేశామని ప్రభుత్వం అంటున్నది. సహజంగానే మహారాష్ట్రలో ఇది వివాదాన్ని రేకెత్తించింది. 'మేం హిందువు లమేగానీ... హిందీ అవసరం లేద'ంటూ మహారాష్ట్ర నవనిర్మాణ సేన (ఎంఎన్ఎస్) ముంబై నగరంలో పెద్ద పెద్ద ఫ్లెక్సీలు పెట్టింది. నిజానికి ఎంఎన్ఎస్ అయినా, మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) అయినా మొన్నటి అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయంగా అయోమ యంలో పడ్డాయి. ఎంఎన్ఎస్ ఏర్పడి ఇరవయ్యేళ్లు కావొస్తున్నా ఇంతవరకూ ఆ పార్టీ అసెంబ్లీలోకి అడుగుపెట్టలేకపోయింది. యూబీటీగా చీలకముందు శివసేన నాయకుడు ఉద్ధవ్ ఠాక్రే కాంగ్రెస్, ఎన్సీపీలతో కూటమి ప్రభుత్వాన్ని నడిపారు. కానీ ఏక్‌నాథ్ షిండే రూపంలో వచ్చిపడిన విపత్తుతో పార్టీ నిలువునా చీలిపోవటమే కాక, అధికారాన్ని కూడా కోల్పోయింది. జనం సానుభూతి చూపిస్తా రనుకుంటే అదీ జరగలేదు. కొత్త ప్రభుత్వం ఏర్పడి నిండా ఆర్నెల్లు కాలేదు. కనుక విపక్షాలు ఏం చేయటానికీ లేదు. ఇలాంటి పరిస్థితుల్లో మహారాష్ట్ర సర్కారు విపక్షాలకు ఆయుధాన్ని అందించింది. తమిళనాడులో స్టాలిన్ హిందీ వివాదాన్ని రేకెత్తించినప్పుడు కేంద్రం తన విధానాన్ని గట్టిగా సమర్థించుకుంటూ ఒక మాట చెప్పింది. మూడో భాషగా హిందీయే నేర్పాలని తాము పట్టుబట్టడం లేదని, దేశ భాషల్లో దేన్నయినా ఎంపిక చేసుకోవచ్చని అన్నది. కానీ మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఇస్తున్న వివరణ చూస్తే అందుకు భిన్నంగావుంది. నూతన విద్యావిధానంలో భాగంగా స్థానిక భాష, ఇంగ్లిష్‌తోపాటు హిందీని కేంద్రం తప్పనిసరి చేసిందని, దాన్నే తాము అమలు చేస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. ఈ వివరణ సహజంగానే తమిళనాడులో పాలక డీఎంకేకు అందివచ్చింది. మూడో భాషగా 'మరేదైనా' నేర్చుకోవచ్చన్న నిబంధన ఆంతర్యమేమిటో మహారాష్ట్ర నిర్ణయం బట్టబయలు చేసిందని ఆ పార్టీ అంటున్నది. దేశంలో హిందీని ఏదో విధంగా దొడ్డిదోవన అనుసంధాన భాషగా చేయాలన్నదే కేంద్రంలోని ఎన్డీయే పాలకుల ఉద్దేశమని విమర్శి స్తోంది. యూపీఏ ప్రభుత్వ హయాంలో కూడా కేంద్రంనుంచి ఇలాంటి ప్రయత్నాలే జరిగాయి. వాటిని ఎప్పటికప్పుడు దక్షిణాది రాష్ట్రాలు, మరీ ముఖ్యంగా తమిళనాడు వ్యతిరేకిస్తూనే వచ్చాయి. తమిళనాడు మాదిరే మహారాష్ట్రలో కూడా భాషాభిమానం బాగా ఎక్కువ. దాన్ని అన్నివిధాలా ఉపయోగించుకుందామని ఠాక్రే సోదరులు భావిస్తున్నట్టు కనబడుతోంది. సొంత అన్నదమ్ములు కాకపోయినా ఇద్దరూ శివసేనలో కలిసి పనిచేసేవారు. 2005లో వారిమధ్య పొరపొచ్చాలు బయల్దే రాక పార్టీ అధినేత బాల్ ఠాక్రే ఇద్దరి మధ్యా రాజీకి ప్రయత్నించారు. కానీ అది ఫలించలేదు. 2006లో రాజ్ ఠాక్రే ఎంఎన్ఎస్ స్థాపించారు. మొదట్లో యూపీ, బిహార్‌లనుంచి వలస వచ్చేవారి వల్ల స్థానికుల ఉపాధి దెబ్బతింటున్నదని, వారు దాదాగిరీ చలాయిస్తున్నారని ఆరోపిస్తూ నడిపిన ఉద్యమం హింసాత్మకంగా మారింది. ఆ తర్వాత దుకాణాల బోర్డులన్నీ మరాఠీలో ఉండాలంటూ సాగించిన ఉద్యమం కూడా ఆ తోవలోనే నడిచింది. ఇవిగాక మరాఠీ ఆత్మగౌరవం పేరిట చాలా ఉద్యమాలు నడిపినా రాజ్ ఠాక్రేకు కలిసిరాలేదు. ఇప్పుడు బలవంతంగా హిందీ రుద్దుతున్నారన్న అంశంపై సాగించే ఉద్యమానికి స్పందన ఏమాత్రం వస్తుందన్నది చూడాలి. మహారాష్ట్రకు రావా ల్సిన ప్రాజెక్టులను గుజరాత్‌కు తన్నుకుపోవటాన్ని తప్పుబడుతూ నిరుడు లోక్‌సభ ఎన్నికల సమ యంలో తాను నిలదీసినప్పుడు రాజ్ కలిసిరాలేదని, అదే జరిగుంటే ఇవాళ కేంద్రంలో ఎన్డీయే సర్కారు ఉండేది కాదని ఉద్ధవ్ వాదన. తమ మధ్య కేవలం చిన్న చిన్న అపోహలు మాత్రమే ఉండే వని ఉద్ధవ్ అంటుంటే... అసలు సోదరులిద్దరూ విడిపోయిందెక్కడని యూబీటీ ఎంపీ సంజయ్ రౌత్ ప్రశ్నిస్తున్నారు. మొత్తానికి ఠాక్రే సోదరుల ప్రకటనలు వారిద్దరూ మళ్లీ కలిసి పనిచేయబోతు న్నారన్న సంకేతాలిస్తున్నాయి. అది బీజేపీ మనుగడను దెబ్బతీస్తుందా లేదా అన్నది చూడాలి. అయితే పాలకులు మేల్కొనాల్సిన సమయం వచ్చింది. 1963 నాటి అధికార భాషల చట్టం, దానికి 1967లో తీసుకొచ్చిన సవరణలు గమనించి మసులుకుంటే భాషా వివాదం తలెత్తదు. అధి కార లావాదేవీలన్నిటా ఇంగ్లిష్, హిందీ వినియోగించాలని, హిందీ మాతృభాషగా లేని రాష్ట్రాలతో ఇంగ్లిష్‌లోనే ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించాలని చట్టం స్పష్టంగా చెబుతున్నప్పుడు అందరూ హిందీ నేర్చుకు తీరాలని శాసించటం సరికాదు. దేశ సమైక్యత, సమగ్రత పేరిట దాన్ని

# అంజూరు జడ్పీ హైస్కూల్ టాపర్ గా దివ్య ..!!

559 మార్కులతో సత్తా చాటిన విద్యార్థిని..!!

విద్యార్థిని దివ్య సొంత ఊరు సూరమాల లో సంబరాలు..!!

దివ్య ను ప్రత్యేకంగా అభినందించిన ప్రధానోపాధ్యాయులు మురళీధర్.



కెవిబిపురం : ప్రభుత్వం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలం అంజూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థిని బల్లెం దివ్య 559 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచింది. దీంతో విద్యార్థిని దివ్య ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. మురళీధర్ మరియు ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. టాపర్ దివ్య సొంత గ్రామం సూరమాల లో సంబరాలు నిర్వహించుకున్నారు. విద్యార్థిని తల్లిదండ్రులు బల్లెం సురేష్ (టిడిపి ఎస్సీ సెల్ కెవిబిపురం మండల అధ్యక్షులు) (బల్లెం వెంకటమ్మ మంజూరు జడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ ఉపాధ్యక్షురాలు) వీరికి ఒక కుమారుడు బల్లెం జితేంద్ర తిరుపతిలోని ఎస్ ఆర్ అకాడమిక్ కాలేజీలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నాడు. కుమార్తె దివ్య అంజూరు ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదివి స్కూల్ టాపర్ గా నిలిచింది. దళిత కుటుంబంలో విద్యార్థులు టాపర్గా నిలుస్తున్న నేపథ్యంలో మండలంలోని పలువురు సురేష్ దంపతులను వారి పిల్లలను అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని అదే విధంగా అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని అదేవిధంగా నాణ్యమైన భోజన సౌకర్యాలు ఉచిత పుస్తకాలు ప్రభుత్వం అందిస్తున్నాయని మెరుగైన సౌకర్యం ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని ఒత్తిడి లేని చదువు ప్రభుత్వ బడుల్లోనే ఉన్నాయని తెలిపారు అందువల్ల మండలంలోని విద్యార్థులు తల్లిదండ్రులు బాగా ఆలోచించి పైసా ఖర్చులేని అన్ని సౌకర్యాలు గల ప్రభుత్వ బడల్లో పిల్లలను చేర్చాలని కోరారు. ప్రభుత్వ బడుల్లో చదివిస్తే జ్ఞానంతో పాటు ప్రభుత్వం అందించే సర్టిఫికెట్లకు భవిష్యత్తులో చాలా ప్రాముఖ్యం ఉంటుందని తెలిపారు. అంజూరు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్. మురళీధర్ మాట్లాడుతూ 71 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తే సూరమాల గ్రామానికి చెందిన అయినా బల్లెం దివ్య టాపర్గా నిలిచిందన్నారు. అంజూరు పాఠశాలలో కాలంగి కోవనూరు బోనుపల్లి చిట్టత్తూరు అంజూరు ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి 140 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్ష రాశారని తెలిపారు.

## పాత బస్టాండ్ లో కరెంట్ షాక్ కు గురై ఆవు మృతి



ఆలూరు ఆలూరు పట్టణంలోని పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ సంత మార్కెట్, సినిమా సమీపంలో, మెయిన్ బజార్ లోను ఆవులమందలు విచ్చల విడిగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గ్రూపులుగా తిరుగుతూ బస్టాండ్ లో పాడైన పండ్లు, కూరగాయలు తింటూ, ఇంటింటికి తిరుగుతూ మందలు మందలుగా సంచరిస్తున్నాయి. గతంలోనూ అనేకమార్లు పశువులు గుంపులు గుంపులుగా రోడ్లపై పడుకోవడం రాత్రిపూట ప్రయాణించే లారీలు, పెద్ద వాహనాలకు గురై అనేక పశువులు ప్రమాదాలకు గురయ్యాయి. గ్రామపంచాయతీ అధికారులు పశువులపై శ్రద్ధ చూపకపోవడం పశువుల ఓనర్లకు పశువులను అప్పజెప్పక పోవడం వలన అనేక పశువులు ప్రమాదాలకు గురవుతున్నాయి. సాయంత్రం కురిసిన ఈదురుగాలులతో కూడిన వర్షానికి విద్యుత్ షాకు కు గురై ఆవు మృతి చెందింది. బస్టాండ్ ప్రాంతంలో వాహనదారులకు, ప్రయాణికులకు, నడకదారులకు, స్కూలుకు, కాలేజీలకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తున్న పశువులను పంచాయతీ అధికారులు ఇప్పటికైనా మేల్కొని వాటిని పశువుల ఓనర్లకు అప్పచెప్పడం లేదా పశువుల గో శాలలకు అప్పజెప్పడం చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కేవీబీ పురం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సంబరం నిర్వహణ



కెవిబిపురం : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సంబరాలను కెవిబిపురం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో రాధా రాణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పంచాయతీరాజ్ చట్టంతో గ్రామాల అభివృద్ధి రూపకల్పన గురించి ఎంపీడీవో రాధా రాణి సమావేశంలో వివరించారు. ఈ వేడుకల్లో నేతలు అధికారులు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కమర్షియల్ కాంప్లెక్స్ కు నిధులు మంజూరు చేయండి..!!

ఒక కోటి రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేసిన అంబేద్కర్ పీపుల్స్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్..!!

కమర్షియల్ కాంప్లెక్స్ కు నిధుల మంజూరుకు హామీ ఇచ్చిన ఈ డి చెన్నయ్య, డిడి విక్రమ్ కుమార్



: కెవిబీ పురం తిరుపతి జిల్లా కేవీబీ పురం మండల కేంద్రంలో ఎస్సీ కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేయాలని అంబేద్కర్ పీపుల్స్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ థామస్ నేతృత్వంలో అసోసియేషన్ నేతలు ఎంఎల్ఏ కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెన్నయ్య కు డిడి విక్రమ్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం అంబేద్కర్ భవన నిర్మాణానికి 30 లక్షలు నిధులు మంజూరు చేసిన సంగతి పాఠకులకు విధితమే. కోటి రూపాయల నిధులతో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి అంబేద్కర్ పీపుల్స్ రైట్స్ అసోసియేషన్ నడుం బిగించింది. దీంతో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కమర్షియల్ కాంప్లెక్స్ కు నిధులు మంజూరు చేయాలని అధికారులను కోరారు. దీంతో పరిశీలించి విధులు మంజూరు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అసోసియేషన్ ఉపాధ్యక్షులు రవిచంద్ర కోశాధికారి మురగయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ శుభం బాన్సల్ ని కలిసి అలత్తూరు పంచాయతీ సర్వే నంబర్ 329/10, 11 మరియు కాత్రపల్లి పంచాయతీ సర్వే నంబర్ 61/4,60/2 లో ఉన్న ప్రభుత్వ భూమిని అర్హులైన దళితులకు ఇంటి స్థలాలు కోసం పట్టాలు మంజూరు చేయాలని అసోసియేషన్ నేతలు కోరారు జెసి శుభం బాన్సల్ సానుకూలంగా స్పందించి దళితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ నేతలు వెల్లడించారు.



## పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు.


(విద్యార్థులను సన్మాన సత్కారములతో గౌరవించిన శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడి యం స్కూల్ కరెస్పాండెంట్ బి.వి. రమణారెడ్డి.)







ఆత్మకూరు : ఆత్మకూరు, నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలోని శ్రీ ఆదిత్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. స్కూల్లో పదో తరగతి చదివే మొత్తం విద్యార్థులు 13 మంది ఉండగా 13 మంది విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. డి. అర్షియా 600/587 మార్కుల సాధించి పట్టణంలో థర్డ్ ర్యాంకులో నిలిచారు.నీరజ కౌసల్య కు 600/580 మార్కులు,దిషంద్ర 600/571 మార్కులను సాధించారు.600/550 మార్కులను సాధించినవారు 7 మంది ఉన్నారు. అత్యధిక మార్కులు సాధించి పట్టణంలో థర్డ్ ర్యాంకులో నిలిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బి.వి. రమణారెడ్డి, లక్ష్మీరెడ్డి శాలువాలతో పూల బొకేలతో విద్యార్థులను సన్మానించి ప్రశంసలు కురిపించారు.



# పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి కృషి చేయాలి...

"స్వచ్ఛత "లో శ్రీ సత్య సాయి జిల్లాకు అవార్డు రావడం హర్షనీయం .

జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్...




పుట్టపర్తి, : జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం చేయడానికి కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పిలుపునిచ్చారు. అలాగే శ్రీ సత్యసాయి జిల్లాకు స్వచ్ఛ ఆంధ్ర అమలులో రాష్ట్రంలోనే ద్వితీయ స్థానం లో అవార్డు దక్కడం ఎంతో హర్షనీయమని పేర్కొన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం ఉదయం జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో ని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పాల్గొన్నారు.కార్యక్రమానికి ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత ఘన చరిత్ర ఉందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి కోసం తప్పనిసరిగా గ్రామ సభలను జరపాలని, మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే గ్రామపంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం మరియు బాధ్యత మనందరిపై ఉందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థలో అనేక అంశాలను క్రోడీకరించి ప్రజా సంక్షేమం కోసం సమాజాభివృద్ధి కోసం గ్రామ స్వపరిపాలన లో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమైన మేరకు సవరణ చేసినట్లు తెలిపారు. దేశంలో ప్రతి సంవత్సరం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ను జాతీయస్థాయిలో గౌరవ ప్రధాని పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఘనంగా నిర్వహిస్తుంటారని, అలాగే రాష్ట్రస్థాయిలలో ఆయా రాష్ట్రాల మంత్రులు, ముఖ్యమంత్రులు జరుపుకుంటారని జాయింట్ కలెక్టర్ తెలిపారు. దేశంలో పంచాయతీరాజ్ సంస్థలను ప్రవేశపెట్టిన మొట్టమొదటి రాష్ట్రం రాజస్థాన్ కాగా రెండవ రాష్ట్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమని గుర్తు చేశారు. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఏప్రిల్ 24వ తేదీన 1993 నుండి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నట్లు పేర్కొన్నారు. భారతదేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీ వ్యవస్థ అని గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ ( ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ) అని అన్నారు. ప్రస్తుతం స్థానిక స్వపరిపాలన సంస్థల వ్యవస్థగా గుర్తింపబడింది అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం విద్య ఆరోగ్యం రవాణా సౌకర్యాలు కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం కల్పించడంతో పాటు మూడంచెల వ్యవస్థ ద్వారా ప్రజలకు చేరువగా గ్రామీణ ప్రాంతాలలో సేవలందించడం జరుగుతున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ తరపున పన్నులు మరియు ఇతర వసూలు 80 శాతం చేసినందుకు అలాగే ఓడిఎఫ్ 100% పంచాయతీ పోర్టల్ లో పరిపాలనపరమైన విషయాలు ఇతర వివరాలు 100% నమోదు చేసినందుకు గాను గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలో పురోగతి సాధించినందుకు కృషిచేసిన సంబంధిత శాఖ అధికారులను జాయింట్ కలెక్టర్ అభినందించారు.ఈ సందర్భంగా పలువురు డివిజనల్ పంచాయతీ అధికారులు ఉప మండల అభివృద్ధి అధికారులు మరియు 18 మంది పంచాయతీ కార్యదర్శులు జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయం ఉద్యోగ సిబ్బంది తదితరులను జాయింట్ కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజనల్ పంచాయతీ అధికారి శివకుమారి, కదిరి డి ఎల్ డి ఓ అంజనప్ప, బుక్కపట్నం ఉప మండల అభివృద్ధి అధికారి అశోక్ కుమార్ రెడ్డి, బత్తలపల్లి కృష్ణప్ప తాడిమర్రి విజయ శేఖర నాయుడు ఆగలి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవయే మాధవ సేవ

సాయి చూపించిన సేవ మార్గంలో నడుద్దాం

అందరినీ ప్రేమించు ...అందర్నీ సేవించు

పుట్టపర్తి నారాయణా సేవలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి : భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చూపిన సేవ మార్గంలో మనమంతా నడుద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిల్పునిచ్చారు. పుట్టపర్తి లోని హిల్ హ్యూ స్టేడియంలో నిర్వహించిన సత్యసాయిబాబా 14 వ ఆరాధనోత్సవాల కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్ తోపాటు సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు చక్రవర్తి , నాగనంద ,మనోహర్ శెట్టి నీమిష్ పాండే తదితరులు హాజరయ్యారు. స్టేడియంలో ఏర్పాటుచేసిన మహా నారాయణ సేవలో భక్తులకు అన్న ప్రసాదం చీరలు నూతన వస్త్రాలులను సాయి మేనేజింగ్ ట్రస్ట్ సభ్యులు ఆర్జే రత్నాకర్ , హిమ వాహిని హిమ వాహిని ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా వితరణ చేశారు.ఈనారాయణ సేవా కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి సాయి భక్తులు భారీగా తరలివచ్చారు.అక్కడికి తరలివచ్చిన భక్తులకు సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నూతన వస్త్రాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,సత్యసాయి సెంట్రల్ ట్రస్టీ ఆర్ జే రత్నాకర్ , ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా వితరణ చేశారు.

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవి సత్రంలో భక్తులకు అన్న వితరణ



### కార్యక్రమానికి ముఖ్య అతిథిగా

హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి ఎస్ బి ఐ రోడ్డులోని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి సత్రంలో సత్యసాయి ఆరాధనోత్సవాలు సందర్భంగా భక్తులకు ఏర్పాటు చేసిన ఉచిత అన్న వితరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కోటా సత్యం, విద్యాసాగర్ ,నరేంద్ర ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్ము కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడి హేయమైన చర్య.

-బిజెపి ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన.

-మరణించిన వారికి ఆత్మ శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతి తెలియజేసిన హరీష్.

-ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి ఆత్మ శాంతి కలగాలి.

-మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు.




ధర్మవరం రూరల్ : జమ్ము కాశ్మీర్‌లో ఇటీవల జరిగిన దుర్మార్గమైన ఉగ్రదాడి హేయమైన చర్య అని దీనిని యావత్ భారత సమాజం తీవ్రంగా ఖండిస్తోందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హిందూ టైగర్ హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ ఉగ్రదాడికి నిరసనగా ధర్మవరంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ టైగర్ హరీష్ బాబు మాట్లాడుతూ...... దేశభద్రత కోసం, శాంతి స్థాపన కోసం ఎంతగానో పోరాడుతున్న మన పోలీసులపై ఉగ్రవాదులు దాడి చేసి, దాదాపు 20 మంది అమాయక టూరిస్టులను అత్యంత కిరాతకంగా హత్య చేసిన దుర్ఘటన దేశ ప్రజల హృదయాలను కలిచివేసిందన్నారు. ఆర్టికల్ 370 రద్దయిన తర్వాత జమ్ము కాశ్మీర్‌లో శాంతి పుష్పాలు విరుస్తున్న సమయంలో, ఈశాన్య సరిహద్దుల్లో నుంచి పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలైన లష్కరే తోయిబా, ఐఎస్ఐ, ఐసిస్ చట్టాల ఆధ్వర్యంలో ఇటువంటి దాడులు చేయబడ్డాయన్న విషయం స్పష్టమవుతోందని చెప్పారు. ఇది కేవలం ఒక సాధారణ దాడి మాత్రమే కాదని ఇది భారత దేశ భద్రత, ప్రజల మానవతా విలువలపై జరిగిన ఒక పిరికిపంద యుద్ధం అని అభివర్ణించారు. పాకిస్తాన్‌లో ఆర్థిక సంక్షోభం, అంతర్గత కలహాలు తీవ్రతరం అయిన నేపథ్యంలో, అక్కడి ప్రభుత్వం తమ ప్రజల దృష్టిని మళ్లించేందుకు భారత్‌లో శాంతిని అస్తవ్యస్తం చేయాలని కుట్రలు పన్నుతోందన్నారు. ఇవన్నీ ఇస్లామిక్ తీవ్రవాద భావజాలానికి చెందిన కుట్రలేనని, ఇవి కులమతాలుగా కాకుండా మానవత్వంపై జరిగిన దాడిగా చూస్తూ దేశ ప్రజలంతా ఇలాంటి ఘటనలను వ్యతిరేకించాలన్నారు . ఈ దేశంలో తప్పుడు లౌకికవాద ధోరణులతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేయాలనుకునే రాజకీయ పార్టీలకు హెచ్చరిక ఇస్తున్నామని దేశభద్రత, సమాజ శ్రేయస్సు కోసం మీరు రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి, దేశ పరిరక్షణకు పునాదులుగా నిలబడాలన్నారు. మన దేశ భద్రతా వ్యవస్థ ఇప్పటికే చురుగ్గా స్పందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర రక్షణ శాఖ మంత్రి గారు స్పష్టంగా తెలిపారన్నారు . గతంలో జరిగిన సర్జికల్ స్ట్రైక్స్ కంటే గట్టిగా బదులు ఖచ్చితంగా అందిస్తామని హెచ్చరించారు. ఈ దేశాన్ని ముట్టడి చేసే ప్రతి శత్రువు తమ చర్యలకు తగిన సమాధానం పొందక తప్పదని, ఈ సందర్భంగా దేశ ప్రజలందరూ మనకు రక్షగా ఉంటూ శత్రువులతో పోరాడే సైన్యం, పోలీసుల పక్షాన నిలవాలని, దేశ భద్రత కోసం ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు, శంకర చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు కృష్ణాపురం జమీర్, నబీరసూల్, జూటూరు వెంకటేష్, పోతుకుంట రాజు, నరేష్, కుంచపు, నారప్ప, రాధమ్మ, మహాలక్ష్మి, నాగరత్నమ్మ , నాగభూషణ, మల్లికార్జున, ఆదిమూర్తి, సోమ్లా నాయక్ , జింకా ప్రవీణ్, మహేష్, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో సొంత పార్టీ వారికే యంత్ర పరికరాలు వచ్చాయి

కూటమి వచ్చాకే రైతులందరికీ యంత్రపరికరాలు అందుతున్నాయి

వ్యవసాయ యంత్ర పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత

మూడు మండలాల రైతులకు 25లక్షల యంత్ర పరికరాలు పంపిణీ

ఉపాధి హామీ ద్వారా వచ్చే పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన






రాప్తాడు : గత ఐదేళ్ల వైసీపీ పాలనలో తమ సొంత పార్టీలోని కొందరు రైతులకు మాత్రమే యంత్ర పరికరాలు, ట్రాక్టర్లు వంటివి వచ్చాయని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి రైతుకు యంత్రపరికరాలు అందిస్తున్నామన్నారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ చేపట్టారు. ముందుగా ఎమ్మెల్యే సునీత కార్యాలయం ఆవరణలో ఉంచిన యంత్రాలను పరిశీలించారు. వాటి పనితీరు గురించి ఆరా తీశారు. అలాగే అవి రైతులకు ఎలా ఉపయోగపడుతాయన్నది కూడా తెలుసుకున్నారు. ఆ తర్వాత వ్యవసాయ అధికారులు శాలువా, గజమాలతో ఎమ్మెల్యే సునీతను ఘనంగా సత్కరించారు. అనంతరం రైతులకు యంత్రాలను పంపిణీ చేశారు. వీటిలో కల్టివేటర్-స్ప్రింగ్, రిజిడ్, స్ట్రింగ్, పవర్ స్ప్రేయర్, వీడర్, టిల్లర్, లెవలింగ్ బ్లేడ్, రోటావేటర్, బండ్ ఫార్మర్, బాటరీ స్ప్రేయర్, సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్ వంటి పరికరాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాప్తాడు, అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల్లోని 35మంది రైతులకు 25లక్షల విలువైన పరికరాలు అందించామన్నారు. ఇందులో 13లక్షలు రైతులు చెల్లిస్తే.. 12లక్షలు సబ్సిడీ ఉంటుందన్నారు. గతంలో ఇదే మూడు మండలాల రైతులకు 25లారీల్లో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించినట్టు చెప్పారు. గత ప్రభుత్వంలో ఐదు ఎకరాల వరకు మాత్రమే డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించారని.. అయితే తాము ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి.. అసెంబ్లీలో చర్చించిన తర్వాత 10ఎకరాల వరకు సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందించేలా నిర్ణయం తీసుకున్నారన్నారు. అనంతపురం జిల్లా రైతులకు ఏ సమస్య ఉందని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తున్నారని.. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఏది అడిగినా వెంటనే చేస్తున్నారన్నారు. ఉపాధి హామీ ద్వారా పండ్లతోటల పెంపకంతో పాటు పలు రకాల పథకాలు వస్తున్నాయని.. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దీనిని కేవలం డబ్బు కోసం మాత్రమే చూస్తే మీకు ఎలాంటి ఉపయోగం ఉండదని.. పండ్ల తోటలను ఆరేళ్లు పోషిస్తే.. ఆ తర్వాత మిమ్మల్ని 20 నుంచి 30ఏళ్లు పోషిస్తాయన్నారు. ఇంకా అర్హులైన రైతులందరికీ త్వరలోనే యంత్ర పరికరాలు అందిస్తామని ఎమ్మెల్యే సునీత తెలిపారు....


## బోయింగ్ స్టార్‌లైనర్‌లో మళ్లీ ప్రయాణానికి సిద్ధం.. ప్రకటించిన సునీతా విలియమ్స్..!



అవకాశం వస్తే బోయింగ్ స్టార్ లైనర్‌లో మరోసారి ఐఎస్ఎస్‌కు ప్రయాణానికి సిద్ధంగా ఉన్నామని నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ప్రకటించారు. స్టార్‌లైనర్ క్యాప్సూల్ గతేడాది జూన్‌లో ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లి అక్కడే చిక్కుకుపోగా.. దాదాపు తొమ్మిది నెలల తర్వాత స్పేస్ఎక్స్ డ్రాగన్ క్యాప్సూల్ వారిద్దరిని భూమిపైకి తీసుకువచ్చింది. హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో సునీత విలియమ్స్, బుచ్ విల్మోర్, నిక్ హేగ్ మాట్లాడారు. మిషన్ విజయవంతం అయ్యేందుకు సహకరించిన నాసాకు ధన్యవాదాలు తెలిపింది. గతంలో తీసుకున్న ట్రైనింగ్ తమను ఐఎస్ఎస్‌కు తీసుకువెళ్లేలా సిద్ధం చేసిందని.. దేశవ్యాప్తంగా ఉన్న మిషన్ కంట్రోల్ బృందాలు తాము తిరిగి తమను భూమిపైకి తీసుకురావడం, పునరావాసం, కొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు ఎంతో సహకారం అందించారన్నారు. తాను భూమిపైకి వచ్చాక ఇప్పటికే మూడు మైళ్ల దూరం పరుగెత్తానన్నారు. స్పేస్ నుంచి భూమిపైకి వచ్చాక కొన్ని మార్పులు ఉంటాయని.. అందుకు తగినట్లుగా సర్దుబాట్లు అవసరమవుతాయన్నారు. తాను సాధారణ స్థితికి వచ్చేందుకు సహకరించిన ట్రైనర్స్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఐఎస్ఎస్‌లో ఉన్న సమయంలో తమ టాస్క్‌ల్లో భాగంగా ఎన్నో సైన్స్ ప్రయోగాలు చేపట్టామని, శిక్షణ పొందినట్లు పేర్కొన్నారు. స్టార్‌లైనర్‌కు చాలా సామర్థ్యం ఉందని, అది విజయవంతం కావాలని ఆమె కోరుకుంటున్నట్లు విలియమ్స్ తెలిపారు. బుచ్ విల్మోర్ మాట్లాడుతూ.. బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సూల్‌లో తప్పులు ఉన్నాయని.. తాము ఎదుర్కొన్న సమస్యలన్నింటిని పరిష్కరించి.. విజయవంతం చేస్తామన్నారు. ఇదిలా ఉండగా.. సునీతా విలియమ్స్, విల్మోర్ ఇద్దరూ ఐఎస్ఎస్‌లో 286 రోజుల పాటు ఉండిపోయారు. షెడ్యూల్ చేసిన సమయం కంటే 278 రోజులు ఎక్కువ కావడం విశేషం. జూన్ 5న బోయింగ్ తొలి స్పేస్‌షిప్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లారు. ఆ తర్వాత థ్రస్టర్స్ పని చేయకపోవడం, హీలియం లీక్ తదితర సాంకేతిక సమస్యలను ఎదుర్కొంది. దాంతో నాసా స్టార్‌లైనర్‌లో వారిని తీసుకురావడం చాలా ప్రమాదకరమని భావించింది. చివరకు స్పేస్ఎక్స్ సహాయం తీసుకువచ్చేందుకు నిర్ణయించింది. దాంతో ఇద్దరిని భూమిపైకి తీసుకురావడం ఆలస్యమైంది. వారం రోజుల అంతరిక్ష యాత్ర దాదాపు 286 రోజులు సాగింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పేస్ఎక్స్, ఎలోన్ మస్క్‌ని మిషన్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరారు. మార్చి 18న ఫ్లోరిడా తీరంలో స్పేస్ఎక్స్ క్యాప్సూల్ వ్యోమగాములను భూమిపై విజయవంతంగా దింపింది.

## అన్వేషి అక్షర తపస్వి..

### నేడు కపిలవాయి లింగమూర్తి జయంతి



కలం బరువును మాత్రమే మోయగల శరీరం, సాహిత్య లోకాలన్నింటినీ తడిమి చూడగల క్రాంత దర్శిత్వం ఆయన సొంతం. ఆయన కలంలోంచి కళ్లు తెరిపించే కవిత్వం జాలువారింది. అబ్బుర పరచే పరిశోధనా గ్రంథాలు అవతరించాయి. ఒకటా రెండా శతాధికం! ఆ మహారచయితే డా. కపిలవాయి లింగమూర్తి (1928 2018). సాహిత్యంలోని క్లిష్టమైన ప్రక్రియలు అనగా చిత్రపది, బంధాలు, శబ్దపది, అలంకారాలు, యతులతో చమత్కారాలు వంటివి వీరిరచనలలో చాలా కనిపిస్తాయి. భాషాసముద్రపు లోతుల్లోకి దిగి తెలుగుపలుకుబడిపై ప్రత్యేకాధికారం పొందారు. ఉమ్మడిపాలమూరు జిల్లాలో విస్తృతంగా పర్యటించి మరుగునపడిన శాసనాలు, చరిత్ర, జానపదుల నోళ్లలో నానే అపూర్వమైన, విలువైన విషయాలను గ్రంథస్థం చేశారు. 'ఒక్క సిరా చుక్కలక్ష మెదళ్ళ కదలిక' అన్న కాళోజీ వాక్యంతో అన్వయిస్తే కపిలవాయి సృజించిన వేల అక్షరాలు ఎంతమంది మెదళ్లకు పదును పెట్టినవో. లింగమూర్తిగారు 1928 మార్చి 31న (ప్రభవ మాఘ శుద్ధనవమి నాడు) నాగర్‌కర్నూలు జిల్లా బలుమూరు మండలం జినుకుంట గ్రామంలో ఒక పండిత వంశంలో మాణిక్యాంబ, వెంకటాచలం దంపతుల గర్భశుక్తి ముక్తాఫలంగా జన్మించినారు. అమరాబాదులో మేనమామగారైన చేపూరు పెద్దలక్ష్మయ్యగారి దగ్గర పెరిగి విద్యాబుద్ధులు నేర్చి సంస్కృతాంధ్ర నిఘంటువులు, పురాణేతిహాసాలు, కావ్యనాటకాలు, జ్యోతిష్య, శ్రౌతాది శాస్త్రాలు నేర్చారు. వారు మొదలు కొంతకాలం స్వర్ణకార వృత్తిపని చేసి తర్వాత ఉద్యోగ జీవితంలోకి మారి అపూర్వమైన సాహిత్య సృజన చేశారు. నిత్య సాహితీ కృషీవలుడైన కపిలవాయి లింగమూర్తి 157దాకా గ్రంథాలు రాశారు. వీనిలో వివిధ ప్రక్రియలలో వెలువరించినవి 94. పరిష్కృత, సంపాదక, సంకలనాల రచనలు 63. ప్రక్రియలలో శతకాలు, కావ్యాలు, ఉదాహరణలు, సంకీర్తనలు, హరికథలు, వచనగేయ పద్యకృతులు 41. వచనరచనలలో ఆధ్యాత్మిక రచనలు, కథలు, నవలలు, నాటికలు, స్థలచరిత్రలు, జీవితచరిత్రలు, నిఘంటువులు, అనువాద రచనలు మొత్తం 53. లింగమూర్తిగారు వివిధ విషయాలపై వందలాదిగా వ్యాసాలు రాశారు. అవి అనేక ప్రముఖ పత్రికలలో ప్రచురింపబడ్డాయి. వానిలో సాహిత్య, ఆధ్యాత్మిక, చారిత్రక, పుస్తకపరిచయాలు, కవులపరిచయాలు, విశ్వకర్మ సాహిత్యవ్యాసాలు ఉన్నాయి. అవి ముద్రితాలు, అముద్రితాలు కలిపి 430 దాకా ఉంటాయి. వీరు చాలామంది రచయితల పుస్తకాలకు ముందుమాటలు, పీఠికలు, అభిప్రాయాలు రాసిపెట్టారు. చాలా పుస్తకాలు పరిష్కరించి వాటికి వివరమైన పీఠికలు రాశారు. అవి అన్నీ కలిపి 320 దాకా ఉంటాయి. ప్రచురించిన గ్రంథాలలో ఆర్యశతకము (చిత్రపది పదాల గారడి), దుర్గాభర్గ శతకము (అలంకార యతి లక్షణాలు), ఉమామహేశ్వరం హరికథ, సుబ్రహ్మణ్యోదాహరణము (పాలెంసుబ్బయ్య జీవితచరిత్ర), ప్రబోధ పటాహము (సామాజిక గేయాలు), శ్రీమత్ ప్రతాప గిరిఖండము (అమరబాదు స్థలచరిత్ర) కుటుంబ గీత (కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను తెలిపే కావ్యం), భాగవత కథాతత్వము (పది భాగవతకథలకు వ్యవహారికమైన వివరణ), గీతాచతుష్టథం (భగవద్గీత, ఉత్తరగీత, ఉద్ధవగీత, భ్రమరగీతల సారాంశము), జీవుడు %-% దేవుడు (పురాణాలలోని సంఘటన లను నేటి సమాజానికి అన్వయిస్తూ రాసిన విశ్లేషాత్మక రచన), పాలమూరు జిల్లా దేవాలయాలు (జిల్లాలోని 300 ప్రాచీన, ఆధునికదేవాలయాల చరిత్ర), గురు గోవిందమాంబ చరిత్ర, ఉమ్మడి పాలమూరు కవిపండిత వంశాలు, యోగులు, ఉప్పునూతల కథ, ఆంధ్ర పూర్ణాచార్యులు (చారిత్రక నవల), పద్యకథా పరిమళం, కపిలవాయి కథానికలు, కావ్యగణపతి అష్టోత్తరము (కావ్యాలలోని 108 గణపతి స్తుతులకు వ్యాఖ్యానం), స్వర్ణశకలాలు (90 కావ్యాల్లోని స్వర్ణాభరణాలను గురించిన వివరణ), రుద్రాధ్యాయము (సామాజిక చారిత్రక వ్యాఖ్యానం) మాంగల్యశాస్త్రము (ప్రాచీన ఆభరణాల విశేషాలు, వివరాలు), హనుమచ్చహస్రము (హనుమంతుడి వేయినామాలకు వ్యాఖ్యానము), మా భగోట (సవివర కుటుంబ చరిత్ర), రాజరథం (నాటకం), పీఠికలు (330 పుస్తకాలకు వ్రాసినవి), పామర సస్కృతము (6000 పాలమూరు మాండలికాల సేకరణ), విశ్వ బ్రాహ్మణుల సంస్కృతీ అనుకరణము (కన్నడ నుండి అనువాద రచన) కొన్ని మాత్రమే. పరిష్కృత రచనలలో సాలగ్రామశాస్త్రము, (సాలగ్రామం పుట్టుక వాని భేదాలు, మహత్యము, పూజావిధానము వివరించిన రచన), యోగసక్తా పరిణయము, యయాతి చరిత్ర (అచ్చతెలుగుకావ్యం), ఆరు అముద్రిత శతకాలు, మనోబుద్ధిర్వివాదము, సంక్షిప్త ఆబ్దిక విధానము, శ్రీ మదాంధ్ర పూర్ణాచార్య ప్రభావము ముఖ్యమైనవి. కపిలవాయి ఏడుదశాబ్దాల సాహితీకృషికి గుర్తింపుగా పొట్టిశ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం 13వ స్నాతకోత్సవంలో 30-08-2014న గౌరవ డీ.లిట్ సత్కృతిని అందించింది. ఆయన రాసిన శతాధిక గ్రంథాలలో కొన్నింటిని మాత్రం పరిచయం చేస్తాను. ఒక్కొక్క గ్రంథంపైన ఒక్కో పీహెచ్‌డీ చేయొచ్చు. తెలంగాణ పదకోశాల్లో 'పామర సంస్కృతం' విశిష్టమైంది. దశాబ్దాలపాటు పల్లెప్రజలతో మమేకమై ఈ పదాలను, జాతీయాలను, సామెతలను సేకరించారు. ఈ పదకోశ నిర్మాణానికి డా.కపిలవాయి లింగమూర్తిగారిని గడియారం రామకృష్ణశర్మ, వావిలాల గోపాలకష్ణయ్య ప్రోత్సహించారు. ఇక్కడ పామరులు అనగా జానపదులు. తెలంగాణ పల్లె ప్రజలు శిష్ట వ్యావహారిక పదాలని తమకు అనుగుణంగా మార్చుకొని మాట్లాడతారు. 'పామర సంస్కృతం అనగా పామరుడు తాను సంస్కరించుకున్న భాష అనే అర్థంలో ఈ పేరుంచా ను' అని లింగమూర్తి గారు పేర్కొన్నారు. పామర సంస్కృతంలో పదాలకు అర్థాలతో పాటు పద్యపాదాలు, పాటల పల్లవులు, నానార్థాలు, పర్యాయపదాలు, జాతీయాలు, సామెతలు, న్యాయాలు, పదవివరణ, రూపసాధన, పదవ్యుత్పత్తి, అన్యదేశ్యాలు అనుబంధంలో ఇచ్చినవాటిని స్థాలీపులాకన్యాయంగా పరిశీలించడం జరుగుతుంది. ఆయన రాసిన మరో అపూర్వ గ్రంథం మాంగళ్యశాస్త్రం. ఇది తాళపత్రాలలో వారి తాతగారి గ్రంథాలయంలో దొరికింది. మన ఆభరణాలు, వాటి చరిత్ర తెలుగువారి సొమ్ముల స్వరూపాలు, వివాహాభరణాల విశేషాలు వంటి అంశాలు ఇందులో ఉన్నాయి. ఇంకా ఇందులో మాంగళ్యాల వివిధ రూపాల గురించి, వీస్త్రీల కాలిమెట్టెలు, చేతిగాజుల గురించి కూడా సవివరంగా తెలిపారు. ఇక రెండవది సాలగ్రామం. ఇది వారి కుటుంబచరిత్ర. మా భగోటాకు సంక్షిప్తీకరణ. ఈ ఆత్మకథలో అటు స్వర్ణశిల్పంతోపాటు మరిన్ని విద్యలలో రాణించిన ఒక స్త్రీమూర్తి కనబడుతుంది. ఆమే మేడిపూరు గోవిందమ్మ. చిన్నతనంలో భర్త చనిపోవడంతో తండ్రి, అన్నల వద్ద స్వర్ణశిల్పంతో పాటు అన్నివిద్యలు నేర్చుకున్న ప్రతిభావంతురాలు. ఆమె లింగమూర్తిగారి తాతగారైన సింగవట్నానికి స్వర్ణశిల్పంలో శిక్షణ ఇచ్చింది. తోలుబొమ్మలాట ఆడేవారిలో ఉన్న చిత్రకారులతో పౌరాణిక చిత్రాలు గీయించి సింగవట్నానికి వాటిద్వారా చెక్కడం పనికి కావలసిన చిత్రలేఖనం నేర్పించింది. ఆ కాలంలో ఇటువంటి స్త్రీలు అరుదు. సాలగ్రామం చదివినప్పుడు ఆనాడు విశ్వకర్మలు ఉగాది,

# 'గ్రోక్' చేయని కేసీఆర్ విశ్లేషణ




దసరా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి నెటిజన్లు అడిగిన కొన్ని ప్రశ్నలకు ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్' ఇచ్చిన సమాధానాల వార్తలు గత వారాంతంలో వెలువడ్డాయి. నాయకుల గురించి, వారి శక్తి సామర్థ్యాల గురించి ప్రశ్నలకు మనుషులు తమ అభిప్రాయాలు తెలియజేయటం మనకు ఇంతవరకు తెలిసిన విషయం. ప్రపంచం అత్యాధునిక సాంకేతిక యుగంలోకి ప్రవేశిస్తున్న దశలో యంత్రాలు ఆ పని చేయటం ఒక కొత్త అనుభవం. విచిత్రమైన అనుభవం కూడా. కేసీఆర్ గురించి 'గ్రోక్' ఇచ్చిన వివరణలు ఇంతకాలం రికార్డులలో నమోదై, ప్రజలు కూడా మాట్లాడుకుంటున్నవే. అందుకు ఇప్పుడిది ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ధృవీకరణ అన్నమాట. అయితే, కేసీఆర్ నాయకత్వం గురించి ప్రజలు గాని, 'గ్రోక్' గాని శాస్త్రబద్ధంగా చేయని విశ్లేషణలు కొన్నున్నాయి. అవేమిటో చూద్దాం. బీఆర్ఎస్ పార్టీ స్థాపితమై 25 ఏండ్లు పూర్తవుతున్న వేళ ఈ నెల ఆఖరున వరంగల్‌లో రజతోత్సవ సభ జరుపుకోనున్నది. అటువంటి సందర్భాన్ని పురస్కరించుకొని పార్టీ గురించి, నాయకత్వం గురించి, పార్టీ ప్రభుత్వం గురించి చెప్పుకోవలసినవి అనేకం ఉంటాయి. అవన్నీ వర్తమానానికి, భవిష్యత్తుకు అవసరమైనవే గాక, గత చరిత్రలో భాగం కూడా కనుక. తెలంగాణ చరిత్ర, తెలుగు వారి చరిత్ర, దక్షిణాది చరిత్ర, భారతదేశ చరిత్ర, రాష్ట్రాల చరిత్ర, ఫెడరలిజం చరిత్ర, అభివృద్ధి సంక్షేమాల చరిత్ర, పరిపాలనా చరిత్రలతో పాటు నాయకత్వ చరిత్రలలో కూడా ఇవి భాగమవుతాయి. అవి ఏవి? ఏ విధంగా? అన్నది రజతోత్సవ సభలలోగా రాసుకోవటం సాధ్యం కానిది గనుక, ఆ పని ఆ తర్వాతనైనా జరగాలి. ప్రస్తుతానికి వస్తే, 'గ్రోక్' సమాధానాల వివరాలు ఏవైనప్పటికీ అవి ప్రధానంగా రెండు కోణాలను స్పృశించాయి. ఒకటి, యథాతథంగా కేసీఆర్ నాయకత్వం. రెండు, తన పరిపాలన. 'గ్రోక్' పేర్కొన్న వివిధ విషయాలన్నీ ఈ రెండింటిలోకి ఇమిడిపోతాయి. మొదట అనుకున్నట్టు పరిపాలన గురించిన వివరాలు రికార్డులలో నమోదైనవి, ప్రజలు మాట్లాడుకుంటున్నవి, దానితో పాటు ఇప్పుడు 'గ్రోక్' సమాధానాలలోనూ ప్రస్తావనకు వచ్చినవే అయినందున ఇక్కడ మళ్లీ రాయనవసరం లేదు. అయితే ఒకటి, ఈ తెలిసిన విషయాలైనా స్థూలంగా, చెదురుమదురుగా మాట్లాడుకుంటున్నవి, రికార్డులలో సబ్జెక్టుల వారీగా విడివిడిగా పేర్కొంటున్నవి మాత్రమే. వాటన్నింటిని ఒకచోట చేర్చి, ఒక పద్ధతి ప్రకారం విశ్లేషించి, సమగ్ర రూపం ఇచ్చే ప్రయత్నం ఇంకా జరగవలసి ఉన్నది. కేసీఆర్ నాయకత్వ విశ్లేషణ అన్నది కూడా ఇందులో భాగమైనదే. 'గ్రోక్' తన సమాధానాలలో ఆయన నాయకత్వం గురించి ఒకటి రెండు మాటలు ప్రశంసాపూర్వకంగా ప్రకటించింది. అవి ఈ విధంగా ఉన్నాయి. 'శూన్యం నుంచి రాజకీయ శక్తిని సృజించి, తెలంగాణను జాగృతం చేసి, ఉద్యమాన్ని నడిపించి, రాష్ట్రాన్ని సాధించి, అభివృద్ధి చేసి చూపించిన గొప్ప నాయకుడు. కేసీఆర్ ఈజ్ హిస్టరీ ఆఫ్ తెలంగాణ. రాజకీయాల్లో విశ్వసనీయతకు, నాయకత్వ లక్షణాలకు చిరునామాగా కేసీఆర్‌ను చెప్తాను. టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నిర్మాణంలో, తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమాన్ని ముందుండి నడపడంలో, కేసీఆర్ అన్నీ తానై నిలిచారు. ఆయనకు దూరదృష్టి, పట్టుదల, దార్శనికత అపారంగా ఉన్నాయి'. పరిపాలన గురించిన మాటలు అనేకం ఉన్నప్పటికీ, ప్రస్తుతం చర్చిస్తున్నది నాయకత్వ కోణం గురించి మాత్రమే అయినందున, అందుగురించి 'గ్రోక్' అన్నదేమిటో పైన చూశాము. ఆ మాటలను గమనించినప్పుడు అందులోని ఒక్కొక్క సూక్ష్మమైన మాట వెనుక కనిపించేది చాలా ఉంటుంది. అదే సమయంలో, మొదట అనుకున్నట్లు, కేసీఆర్ నాయకత్వం గురించి 'గ్రోక్' చెప్పనివీ, ప్రజలు గుర్తించనివీ అయిన శాస్త్రీయమైన కోణాలు, విశ్లేషణలు కొన్ని ఉంటాయి. అవేమిటో ఇప్పుడు చూద్దాము. నాయకత్వానికి మొత్తం 12 కోణాలుంటాయి. అవేమిటో ముందు చెప్పుకొని, తర్వాత వివరాలలోకి వెళదాము. అదే క్రమంలో వాటిని కేసీఆర్‌కు వర్తింపజేసేందుకు ప్రయత్నిద్దాము. కోణాలనేవి, 1. విషయ అధ్యయనం, 2. ఆ అధ్యయనం ప్రకారం సిద్ధాంతీకరణ, 3.తనతో ఏకీభవించే ఒక చిన్న బృందాన్ని తొలి దశలో వెంట చేర్చుకోవటం, 4.భావజాల వ్యాప్తి, 5.పార్టీ నిర్మాణం, 6.ప్రజలను కదిలించటం, 7.కదులుతున్న ప్రజలను సంఘటితపరచటం, 8. ఉద్యమ నిర్వహణ, 9.ఉద్యమాన్ని విజయవంతం చేయటం, 10. ఉద్యమ దశ నాటి దార్శనికత ప్రకారం పరిపాలన. 11.ఓటమి ఎదురైనట్లయితే పునరుజ్జీ వం. 12.కొత్త తరం నాయకత్వ తయారీ. కేసీఆర్ ప్రయాణ క్రమాన్ని మొదటినుంచి గమనించినట్లయితే ఈ 12 కోణాలు కూడా మనకు అందులో కనిపిస్తాయి. వీటిని స్థూలదృష్టితో చూసినట్లయితే కొన్నింటి మధ్య తేడా తోచకపోవచ్చు. కానీ, సూక్ష్మదృష్టికి, ఆచరణాత్మకమైన దృష్టికి మాత్రం వాటి మధ్య తేడాలు స్పష్టంగా అర్థమవుతాయి. ఈ 12లో ప్రతి ఒక్కదానిని సమర్థవంతంగా, సక్రమంగా నాయకత్వం నిర్వహించగలిగితే మాత్రమే భవన నిర్మాణంలో ఇటుకలు ఒక్కొక్కటి సరిగా కుదురుకొని గోడ నిలిచే పద్ధతిలో ఉద్యమం తొలిదశ నుంచి చివరివరకు విజయవంతంగా సా గుతుంది. మధ్యలో ఏ ఒక్క ఇటుకను సరిగా పేర్చకున్నా నిర్మాణమంతా భంగపడినట్లుగానే ఉద్యమ విషయంలోనూ జరుగుతుం ది. ఈ పన్నెండు కూడా ఇంజిన్ వెనుక రైలు పెట్టెల వలె ఆటోమేటిక్‌గా సాగేవి కావు. ప్రతి ఒక్క దశను సమర్థవంతంగా నిర్వహిస్తేనే తర్వాత దశ సక్రమంగా ఏర్పాటై నిలిచి నడుస్తుంది. పై 12 కోణాలు, లేదా సూత్రాల ప్రకారం మొదటినుంచి చివరివరకు వ్యవహరించటంలోనే కేసీఆర్ నాయకత్వ అసాధారణ ప్రతిభ మనకు కనిపిస్తుంది. ఆ 12 సూత్రాలకు అనుగుణంగా ఆయన ఎప్పటికప్పుడు ఏమేమి చేస్తూ వచ్చారో ప్రత్యక్షంగా చూస్తూ వచ్చిన సన్నిహిత సహచరులు కొందరున్నారు. అదే ప్రణాళిక ప్రకారం వారు పూనుకొన్నట్లయితే, ఈ రజతోత్సవ కాలంలో ఈ సాధారణ చరిత్ర రచన సిద్ధించగలదు. మన దేశంలో అనేకానేక ఉద్యమాలు జరిగాయి. పలువిధాలైన లక్ష్యాలతో సాగాయి. స్వాతంత్ర్యానికి ముందు వలస పాలనకు, రాచరికాలకు వ్యతిరేకంగా. ఆ తర్వాత వేర్వేరు అంశాలపై. వీటన్నింటికి అనేకమంది నాయకులు కనిపిస్తారు. కాని ఈ మొత్తం 12 కోణాలు కూడా వ్యక్తిగత స్థాయిలో వర్తించేవారు కేసీఆర్ గాక మరెవరున్నారు, ఎందరున్నారు అంటే మాత్రం ఆలోచించవలసి వస్తుంది కొందరికి కొన్ని వర్తిస్తాయి. కానీ అన్నింటికి అన్నీ అంటే మాత్రం తప్పకుండా ఆలోచించవలసిన విషయమే. కాదంటే, అట్లా అనేవారు ఆ పేర్లను ముందుకు తేవటం ఉపయోగకరమవుతుంది. ఆ కోణాలన్నింటిని కేసీఆర్‌కు వర్తింపజేస్తూ వివరంగా రాయటం ఇక్కడ వీలయ్యేది కాదు. నా అతి పరిమిత జ్ఞానంతో నాకది సాధ్యమయ్యేదీ కాదు. అంతకుమించి, పైన అనుకున్నట్లు, ఆ పని చేయటం ఆయనకు మొదటినుంచి సన్నిహితులుగా ఉండి గమనించినవారికి మాత్రమే సాధ్యమయ్యే పని. అందువల్ల, మనకు తోచినంత వరకు, అది కూడా అతిక్లుప్తంగా చెప్పుకుందాం.

1. విషయ అధ్యయనం. ఇతరత్రా కూడా అధ్యయన శీలి అయిన కేసీఆర్, తెలంగాణ గురించిన చరిత్ర, ఆర్థికం, సమాజం, సంస్కృతి, రాజకీయం, భౌగోళికం, గత ప్రభుత్వాల పాలనలు, అన్యాయాలు, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలతో పాటు ఇతర ఉద్యమాలు, పోరాటాలు, వనరులు, ప్రజల ఆకాంక్షలు, మనస్తత్వాలు, కాంగ్రెస్ సహా వివిధ పార్టీల పద్ధతులు, కేంద్ర విధానాలు మొదలైనవాటిపై నిరంతరం అధ్యయనం చేశారు. సుదీర్ఘ చర్చలు సాగించారు. ఆ పని ఇప్పటికీ చేస్తారు గాని ఇక్కడ చర్చిస్తున్నది ఉద్యమకాలం గురించి గనుక అందుకు పరిమితమవుతున్నాము. ఈ విధమైన సమగ్ర అధ్యయనం ఆయనకు తెలంగాణపై మరెవ్వరికీ లేని సమగ్ర అవగాహనను తెచ్చిపెట్టింది. ఆ తర్వాతి కాలానికంతా ఒక బలమైన బౌద్ధిక పునాదిగా పనిచేసింది.

2. సిద్ధాంతీకరణ. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలన్న భావన కేసీఆర్ కన్న ముందునుంచి ఉన్నదే. కాని గతకాలపు ఉద్యమాల బలాబలాలను, లోటుపాట్లను, వైఫల్యాలను, నాయకత్వాల కారణంగా వాటి రాజీలను అర్థం చేసుకోవటమన్నది మొదలు చేయవలసిన పని. వర్తమాన పరిస్థితులను పరిశీలించి అందుకు ఈ అవగాహనను, అనుభవాలను వర్తింపజేసి, అందుకు అనుగుణంగా సాగి ఉద్యమాన్ని విజయవంతం చేయటం ఎట్లాగన్న సిద్ధాంతీకరణ రెండవ పని. వ్యూహరచన గాని, ఆ తర్వాత అనుకూల-ప్రతికూల పరిస్థితులను బట్టి ఎత్తుగడలు గాని అందుకు అనుగుణంగా ఉంటాయి. ఎప్పుడైనా ఎత్తుగడలలో పరిస్థితులను బట్టి మార్పులుండవచ్చు గాని, వ్యూహం, సిద్ధాంతం స్థిరంగా ఉంటాయి.

3. ఏకీభావం గల చిన్న బృందం. కార్యాచరణ దిశగా అడుగులు ముందుకు పడేందుకు తొలి దశలో ఒక చిన్న సహచర బృందం వెంట నిలవటం అవసరం. అనేక మహా ఉద్యమాలు, పార్టీలు మొదట చిన్న బృందాలు గానే ఆరంభమై విస్తరించాయి. ఆ బృందంలో మేధావులు, కార్యాచరణ చేసేవారు, నమ్మకమైన సహచరుల వంటి వారుంటారు. ఉద్యమ సంస్థ, లేదా పార్టీ నిర్మాణంలో ఇది తొలి దశ.

4. భావజాల వ్యాప్తి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమాలు అంతకుముందు జరిగినప్పటికీ 25-30 సంవత్సరాలు గడిచేసరికి పరిస్థితులు మా రాయి. ఆర్థిక, సామాజిక, రాజకీయపరంగా. సమస్యలను బట్టి కూడా. అట్లానే ఒక కొత్త తరం ఉనికిలోకి వచ్చింది. ఆలోచనలు మారా యి. నక్సలైట్ ఉద్యమం తెలంగాణను ఒక ఊపు ఊపిన వెనుక మందగించినా ఆ భావజాల ప్రభావాలు కొంత ఇంకా మిగిలి ఉన్నాయి. బీసీ, దళిత, మహిళా చైతన్యాలు కొత్తగా ముందుకొచ్చాయి. రైతాంగం, యువకుల సమస్యలు తీవ్రమయ్యాయి. తెలంగాణ రాష్ట్ర కోరిక గతం కన్న ఇంకా మారుమూలలకు, కొత్త వర్గాలలోకి వ్యాపించి బలపడింది. ఈ మార్పులన్నింటిని పరిగణనలోకి తీసుకుంటూ భావజాలాన్ని రూపొందించటం, దానిని ప్రజలలో వ్యాపింపజేయటం. ప్రత్యర్థుల భావజాలాన్ని, ప్రచారాలను ఎదుర్కొనటం. కొత్త కొత్త వర్గాలను తమ భావజాల పరిధిలోకి తేవటం. తెలంగాణ రాదేమోనన్న నిరాశలను పోగొట్టడం.

5. పార్టీ నిర్మాణం, నిర్మించటంలో భాగంగా వీలైనంత మందికి అవకాశాలు కల్పించటం, పార్టీని మారుమూలలకు తీసుకువెళ్లటం, కార్యకర్తలు, స్థానిక నాయకుల తయారీ.

6. ప్రజలను కదిలించటం వేర్వేరు పద్ధతులలో జరుగుతుంది. రాజకీయ ప్రసంగాలు, ఇతరత్రా ప్రచారాలు, కళారూపాలు, వేర్వేరు తరగతుల వారి సమస్యలను అజెండాపైకి తేవటం, వారిని ఉద్యమంలో భాగస్వాములను చేయటం వంటి మార్గాలలో. ఒకసారి కదిలిన ప్రజలు ఇతరులను కదిలించటం కూడా ఇందులో భాగమే. వారికి అటువంటి ప్రేరణ నాయకత్వం కలిగిస్తుంది. ప్రజలను కదిలించటం ఉద్యమాలలో నిరంతర ప్రక్రియ.

7. ప్రజలను కదిలించటం వేరు, కదిలిన వారిని సంఘటితపరచటం వేరు. అట్లా సంఘటితం కూడా ఐనప్పుడు వారు ప్రేక్షక, వీక్షక పాత్ర నుంచి కార్యాచరణ వైపుకు కదులుతారు. ఉద్యమంతో వారి బంధం స్థిరపడుతుంది. ఆసక్తికరం ఏమంటే, అటువంటి బంధం ఏర్పడినప్పుడు ఒక వేళ ఉద్యమం ఎప్పుడైనా దారి తప్పినట్లు తమ దృష్టికి తోస్తే వత్తిడి చేసి దారిన పెట్టజూశారు. సంఘటితత్వం ప్రభావాలు పలు విధాలుగా ఉంటాయి.

8. ఉద్యమ నిర్వహణ. ఇందులో ఉద్యమ లక్ష్యం చేరుకునేవరకు వ్యూహం, ఎత్తుగడలు, రాజీ పడకపోవటాలు, ఉద్యమం పట్లా, లక్ష్యం చేరుకోగలమనే నినాదం పట్లా ప్రజలకు నమ్మకం నిలిచి ఉండేట్లు చేసుకోవటం, ఎదురు దెబ్బలు తగిలినా పట్టు విడవక సాగటం, తెలంగాణ వ్యతిరేకులలో ఆందోళనలను పుట్టించి పెంచటం, వారి రకరకాల ఎత్తుగడలను చిత్తు చేయటం, వారెన్ని ప్రలోభాలు పెట్టినా లొంగకపోవటం, ప్రజలు ఎప్పుడైనా నిరుత్సాహ పడితే తిరిగి ఉత్సాహ పరచటం, ఎప్పటికప్పుడు ముందుకు నడిపిస్తూ వారి పట్టుదలను పెంచటం వంటి అనేకానేకం ఉద్యమ నిర్వహణలో భాగమవుతాయి. ఎప్పుడైనా అనుకోని పరిస్థితులు ఎదురైతే వాటినీ చాకచక్యంగా ఎదుర్కోవాలి.

9. ఉద్యమ విజయం. పైన పేర్కొన్నవన్నిటి విషయంలో నాయకత్వం సమర్థవంతంగా చేయటంపైన ఉద్యమ విజయం ఆధారపడి ఉంటుంది. అన్నీ చేసినా ఒక్కోసారి విజయం సమకూరకపోవచ్చు. పరిస్థితుల బట్టి. కాని విజయం కోసం మాత్రం ఈ మార్గాన్ని అనుసరించవలసి ఉంటుంది.

10. పరిపాలన. ఉద్యమ లక్ష్యాలకు అనుగుణంగా పాలన సాగించిన నాయకత్వమే, రాష్ట్రా న్ని అవి నెరవేరి రూపుతీసుకునే విధంగా అభివృద్ధి సంక్షేమాల మార్గంలో తీసుకువెళ్లగలదు. ఆ పని జరిగినట్లు లెక్కలేనన్ని రికార్డులు చెప్తూ, ప్రజలు మాట్లాడుకుంటుండగా ఇప్పుడు 'గ్రోక్' కూడా అదే అభిప్రాయాన్ని ప్రతిధ్వనిస్తున్నది.

11. పార్టీకి ఇప్పుడొక ఎదురుదెబ్బ తగిలింది. నాయకత్వానికి ఒక పరీక్ష ఎదురవుతున్నది. దానిని ఎదుర్కొనేందుకు తనలో, పార్టీలో స్పష్టంగా కనిపిస్తున్న ఆత్మవిశ్వాసంతో, ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణతో, నేర్చుకున్న పాఠాలతో నాయకత్వం సమాయత్తమవుతున్నది. ఒకసారి అది జరిగితే, పార్టీ ఆరంభం నుంచి ఇప్పుడు పునరుజ్జీవన దశ వరకు ఒక వలయం పూర్తయినట్లు. విజయవంతంగా పూర్తయినట్లు. అటువంటి విజయం యావత్తుగా కేసీఆర్ నాయకత్వానిది అవుతుంది.

12.కొత్తతరం నాయకత్వం. ఆ తయారీ భవిష్యత్తుకు సంబంధించినది. ఆ పని ఏ విధంగా జరుగుతున్నదో కనిపిస్తున్నదే.

# కాలేయ సమస్యలు వేధిస్తున్నాయా..? ఈ ఐదు డ్రింక్స్ ఇవాళ్టి నుంచే తాగడండి..!



ప్రస్తుత కాలంలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. కాలేయం సమస్యలకు కేవలం ఆల్కహాల్ మాత్రమే కాదు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లతో పాటు పలు సమస్యలు సైతం కారణమే. కాలేయ సమస్యలతో బతకడం చాలాకష్టం. ఆరోగ్యంగా ఉండేందుకు ఎప్పటికప్పుడు దాన్ని సహజంగానే డీటాక్స్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం కూడా ముఖ్యమే. అయితే, సాధారణంగా ఆల్కహాల్ మాత్రమే కాలేయం దెబ్బతినడానికి కారణంగా భావిస్తారు. కానీ, వాస్తవానికి బయట వేయించిన జంక్ ఫుడ్‌లను ఎక్కువగా తీసుకుంటే.. మీ కాలేయంలో వ్యర్థాలు సైతం పేరుకుపోతాయి. కాలేయం కొంతవరకు తనను తాను శుభ్రపరచుకునే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. చర్మం దురద, ముదురు మూత్రం, ఎప్పుడూ అలసిపోయినట్లుగా అనిపించడం, వికారం, వాంతులు, కడుపులో నొప్పి.. వాపు, చర్మం పసుపు రంగులోకి మారడం తదితర లక్షణాలు కనిపిస్తే మీరు కాలేయ సమస్యలతో బాధపడుతున్నారని అర్థం. వాటిని విస్మరించడం వల్ల మీరు ప్రాణాంతక వ్యాధుల బారినపడే ప్రమాదం ఉన్నది.

### పుదీనా టీ..

ప్రకారం.. పుదీనా టీ కాలేయానికి ప్రయోజనకరంగా ఉంటుంది. పుదీనా ఆకుల్లో మెంథాల్, మెంథోన్ వంటి ముఖ్యమైన నూనెలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణక్రియకు కూడా సహాయపడతాయి. పుదీనా టీ తయారు చేయడానికి.. ఒక గిన్నెలో నీటిని మరిగించి, కొన్ని పుదీనా ఆకులు కలిపి కలపాలి. దాన్ని కొంతసేపు అలాగే ఉంచి.. రాత్రి పడుకునే అరగంట ముందు తాగాలి.

### పసుపు టీ

పసుపు అనేది ఆయుర్వేదంలో శతాబ్దాలుగా ఉపయోగించే శక్తివంతమైన మసాలా. అలాంటి పరిస్థితిలో ప్రతిరోజూ పసుపు టీ తీసుకోవడంతో శరీరం, కాలేయాన్ని శుభ్రం చేసేందుకు చాలా సహాయపడుతుంది. దీన్ని తయారు చేయడానికి.. ఒక గ్లాసు వేడినీటిలో చిటికెడు పసుపు వేసి తేనె కలిపి తీసుకోవాలి.

### అల్లం నిమ్మకాయ టీ

అల్లం, నిమ్మకాయ మిశ్రమం శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. శరీరాన్ని డీటాక్సిక్ చేయడంతో పాటు బరువు తగ్గించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఈ మిశ్రమం వాపు నుంచి ఉపశమనం కలిగించడానికి.. జీవక్రియను పెంచడానికి, వ్యాధిని నివారించడానికి సహాయపడుతుంది. దాంతో తయారు చేయడానికి.. ఒక గ్లాస్ వేడినీటిలో సగం నిమ్మకాయ రసం, అల్లం ముక్కను జోడించి కలపాలి. అలాగే, 15 నిమిషాల్లో అలాగే ఉంచి.. వడగట్టి తాగాలి.

### మెంతి నీరు

మెంతి నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. ఇది ఫైబర్, యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. ఈ సులభంగా తయారు చేయగల డీటాక్స్ పానీయాన్ని తయారు చేయడానికి, ఒక గ్లాసు వేడినీటిలో ఒక టీస్పూన్ మెంతి పొడిని కలపాలి. దాన్ని 15 నిమిషాలు అలాగే ఉంచాలి. నీటిని ఒక కప్పులో వడకట్టి రోజుకు మూడుసార్లు తాగాలి.

### చమోమిలే టీ

చమోమిలే టీ ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. ఒత్తిడిని తగ్గించడానికి, నిద్రను మెరుగుపరచడానికి సహాయపడే లక్షణాలు ఉంటాయి. ఇది నాడీ వ్యవస్థను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. ఇది వాపు కణజాలాలను శాంతపరుస్తుంది. ఈ టీని తయారు చేసుకునేందుకు ఒక గ్లాసు వేడినీటిలో ఒక టేబుల్ స్పూన్ చమోమిలే పువ్వులను కలపాలి. ఒక 10 నిమిషాలు మూతపెట్టి, ఆపై తాగాలి.


# మల్టీప్లెక్స్‌లలో రిలీజ్ లేని 'హిట్-3'.. ఎక్కడంటే?

న్యాచురల్ స్టార్ నాని నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'హిట్-3' ఇప్పటికే సాలిడ్ బజ్ క్రియేట్ చేసింది. దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు. అయితే, 'హిట్-3' చిత్రం ఒక ప్రాంతంలో కేవలం సింగిల్ స్క్రీన్స్‌లోనే రిలీజ్ కానుంది. హిట్-3 చిత్రాన్ని నార్త్ బెల్ట్‌లో మంచి అంచనాల మధ్య రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమా హిందీ వర్షన్‌ను అక్కడ మల్టీప్లెక్స్‌లలో రిలీజ్ లేకుండా కేవలం సింగిల్ స్క్రీన్స్‌లో మాత్రమే రిలీజ్ చేస్తున్నారు. బాలీవుడ్ చిత్రం 'రైడ్-2' కూడా మే 1న వస్తుండటంతో ఆ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక 'హిట్-3' మూవీలో అందాల భామ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాను వాల్ పోస్టర్ సినిమా బ్యానర్ ప్రొడ్యూస్ చేస్తోంది.




# సల్మాన్ ఖాన్ సినిమాలో కాజల్ అగర్వాల్ కు నిరాశ

ఈద్ సందర్భంగా విడుదలైన సల్మాన్ సినిమా 'సికందర్'సల్మాన్, కాజల్ మధ్య ఉన్న కీలక సన్నివేశం తొలగించిన మేకర్స్ బలమైన సందేశాన్నిచ్చే సన్నివేశాన్ని ఎందుకు తొలగిచారంటున్న నెటిజన్లు బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ ఇటీవల నటించిన 'సికందర్' చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ ఫలితాలను అందుకుంది. వంద కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు సాధించి, ఇంకా థియేటర్లలో ప్రదర్శితమవుతున్నప్పటికీ... ఈ సినిమా కథనం, స్క్రీన్‌ప్లే పరంగా విమర్శకుల నుంచి పెదవి విరుపులు ఎదుర్కొంది. ఇదిలా ఉండగా, ఈ సినిమా నుంచి తొలగించిన ఓ కీలక సన్నివేశానికి సంబంధించిన వీడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సన్నివేశంలో అందాల భామ కాజల్ అగర్వాల్ కూడా ఉండటం విశేషం. ఆన్‌లైన్‌లో, ముఖ్యంగా ఎక్స్ వేదికలో ప్రత్యక్షమైన ఈ వీడియోలో, కాజల్ అగర్వాల్ పోషించిన పాత్ర తన సంకుచిత భావాలు గల మామగారు, భర్త పెట్టే ఇబ్బందులతో తీవ్ర నిరాశకు లోనై ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతుంది. అయితే, అదే సమయంలో సల్మాన్ ఖాన్ పాత్ర ఆమెను కాపాడుతుంది. అనంతరం, జీవితం ఎంత విలువైందో వివరిస్తూ, ఆమె అత్తమామల ఆలోచనా విధానం మారాలని హితవు పలికేలా సంభాషణ సాగుతుంది. ఈ తొలగించిన సన్నివేశం ఇప్పుడు నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న, బలమైన సందేశాన్నిచ్చే సన్నివేశాన్ని సినిమా ఫైనల్ కట్ నుంచి ఎందుకు తొలగించాల్సి వచ్చిందని పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. "ప్రస్తుత పరిస్థితుల్లో ఆత్మహత్యల నివారణకు ఇలాంటి సన్నివేశాలు ఎంతో అవసరం. ఎంతో అందంగా చిత్రీకరించారు. సల్మాన్ చెప్పిన విధానం బాగుంది. దీన్ని ఎందుకు తొలగించారు?" అంటూ ఒక నెటిజన్ ట్వీట్ చేశారు. మరొక నెటిజన్, "ఈ సీన్‌ను ఎడిటింగ్‌లో ఎందుకు తీసేశారు? అని ప్రశ్నించారు. ప్రజలు చూడాల్సిన ముఖ్యమైన సన్నివేశం ఇది. ఎందుకింత పేలవమైన ఎడిటింగ్? అని అడిగారు. ఇలాంటి అభిప్రాయాలే మరికొందరు వ్యక్తం చేస్తూ, ఈ సన్నివేశం సినిమాలో ఉండి ఉంటే మరింత ప్రభావవంతంగా ఉండేదని వ్యాఖ్యానిస్తున్నారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహించిన 'సికందర్' చిత్రం ఈద్ సందర్భంగా విడుదలైంది. ఇందులో సల్మాన్ ఖాన్, కాజల్ అగర్వాల్‌తో పాటు రష్మిక మందన్న, సత్యరాజ్, శర్మన్ జోషి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ప్రస్తుతం ఈ తొలగించిన సన్నివేశంపై చిత్ర బృందం నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు.



# మరో కొత్త అవతార మెత్తిన అనసూయ



# 'కల్కి 2' రిలీజ్ గ్రహాలు అనుకూలించాలట!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడి' బాక్సాఫీస్ దగ్గర



ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో మనం చూశాం. ఈ సినిమాను దర్శకుడు నాగ్ అశ్విన్ డైరెక్ట్ చేయగా పూర్తి సైన్స్ ఫిక్షన్ మూవీగా అదిరిపోయే గ్రాఫిక్స్‌తో ఈ చిత్రం ప్రేక్షకులు ఆకట్టుకుంది. ఇక ఈ సినిమాలో ప్రభాస్ భైరవ అనే పాత్రలో నటించిన తీరు అభిమానులను ఆకట్టుకుంది.కాగా ఈ సినిమాకు సీక్వెల్ కూడా ఉంటుందని చిత్ర యూనిట్ గతంలోనే వెల్లడించింది. దీంతో ఈ సినిమా ఎప్పుడెప్పుడు తెరకెక్కుతుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. ఇక ఈ సినిమాపై తాజాగా దర్శకుడు నాగ్ అశ్విన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. 'కల్కి 2' చిత్రం రిలీజ్ కావాలంటే 3-4 గ్రహాలు అనుకూలించాలని గతంలో చెప్పాను. కానీ, ఇప్పుడు ఈ సినిమా రిలీజ్ కావాలంటే ఏకంగా 7-8 అనుకూలించాలి అని నాగ్ అశ్విన్ అన్నారు.ఇక ఈ సీక్వెల్ చిత్రం పట్టాలెక్కాలంటే ప్రభాస్ ప్రస్తుతం కమిట్ అయి సినిమాలు పూర్తి చేయాల్సి ఉంది. ఇక 'కల్కి 2' సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో అని అభిమానులు ఆసక్తిగా చూస్తున్నారు.

# పాకిస్తాన్ హెడ్ కోచ్‌గా ఆర్సీబీ మాజీ డైరెక్టర్..?






పాకిస్తాన్ పురుషుల క్రికెట్ జట్టు హెడ్ కోచ్ పదవి నుంచి ఆకిబ్ జావేద్ తప్పుకున్న సంగతి తెలిసిందే. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో పాక్ ఘోర ప్రదర్శన అనంతరం జావేద్ తన పదవిలో కొనసాగకూడదని నిర్ణయించుకున్నాడు. దీంతో హెడ్ కోచ్ లేకుండానే పాక్ జట్టు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లింది. అక్కడ కూడా అదే తీరును మెన్ ఇన్ గ్రీన్ కనబరిచింది. పాక్ జట్టు ఈ ఏడాది జూలై ఆఖరిలో వెస్టిండీస్ పర్యటనకు వెళ్లనుంది. ఈ వ్యవధిలో తమ జట్టు కొత్త హెడ్ కోచ్‌ను ఎంపిక చేయాలని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు భావిస్తోంది. పాకిస్తాన్ హెడ్ కోచ్ రేసులో న్యూజిలాండ్ మాజీ క్రికెటర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు క్రికెట్ మాజీ డైరెక్టర్ మైక్ హెస్సన్ ముందంజలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అతడితో పీసీబీ సంప్రదింపులు జరిపినట్లు సమాచారం. హెస్సన్ ప్రస్తుతం పాకిస్తాన్ సూపర్ లీగ్ లో ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టుకు ప్రధాన కోచ్‌గా ఉన్నాడు. అతడి నేతృత్వంలోనే ఇస్లామాబాద్ యునైటెడ్ గతేడాది పీఎస్ఎల్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. అంతర్జాతీయ, ఫ్రాంచైజీ క్రికెట్‌లో కోచ్‌గా అతడికి అపారమైన అనుభవం ఉంది. గతంలో న్యూజిలాండ్ కోచ్‌గా, ఆర్సీబీ క్రికెట్ డైరక్టర్‌గా హెస్సన్ పనిచేశాడు. ఈ క్రమంలోనే అతడిని తమ హెడ్ కోచ్‌గా నియమించాలని పీసీబీ భావిస్తోందంట. అయితే హెడ్ కోచ్ పదవి కోసం ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు సైమన్ కాటిచ్, న్యూజిలాండ్ ప్రస్తుత బ్యాటింగ్ కోచ్ ల్యూక్ రోంచిలతో కూడా పీసీబీ సంప్రదింపులు జరిపినట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి.




# ఈ సీజన్ పై నాకు నమ్మకం లేదు దొరా!

## మాజీ జట్టు ప్లేఆఫ్ ఆశలపై ధోని ఫ్రెండ్ కామెంట్స్



ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శనపై భారత మాజీ క్రికెటర్ అంబటి రాయుడు తన అభిప్రాయాన్ని బహిర్గతం చేశారు. ఆదివారం వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్ చేతిలో ఓటమి పాలైన అనంతరం, చెన్నై జట్టు ఈ సీజన్‌లో తిరిగి పోటీకి వచ్చే అవకాశాలు కనపడట్లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై జట్టు ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉండటం, ఈ ఓటమితో కలిసి మొత్తం ఆరో ఓటమిని నమోదు చేయడం వల్ల ప్లేఆఫ్ ఆశలు దాదాపుగా చారిత్రకంగా ముగిసిపోయినట్లయింది. ఓపెనర్ల నుండి మెరుగైన ఆరంభాన్ని పొందడంలో మరోసారి విఫలమైంది, అయితే అరంగేట్ర ఆటగాడు ఆయుష్ మాత్రే 15 బంతుల్లో రెండు సిక్సర్లు, నాలుగు ఫోర్లతో 32 పరుగులు చేసి జట్టుకు కొంత ఊరటను అందించాడు. అనంతరం రవీంద్ర జడేజా, శివం దూబె అర్ధ సెంచరీలు చేసి జట్టును 176/5 స్కోరుకు చేర్చారు. అయితే ముంబై ఇండియన్స్ కేవలం 15.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించడంలో విజయవంతమైంది. రోహిత్ శర్మ అజేయంగా 76 పరుగులు చేయగా, సూర్యకుమార్ యాదవ్ నాటౌట్‌గా 68 పరుగులు చేశాడు. ఈ పరాజయం అనంతరం జియోహాట్‌స్టార్‌లో మాట్లాడిన రాయుడు, "వాళ్లు ఇప్పటికే తదుపరి సీజన్ కోసం ఎదురు చూస్తున్నారు. యువ ఆటగాళ్లను తీర్చిదిద్దాలని, నిర్భయమైన క్రికెట్ సంస్కృతిని నెలకొల్పాలని చెన్నై ఆశిస్తోంది," అంటూ ధోనిని కూడా ఈ విషయం అంగీకరించాడని చెప్పారు. ఆయుష్ మాత్రే లాంటి ఆటగాళ్లకు ఇకపై పూర్తి అవకాశాలు లభించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రదర్శనపై మరింతగా స్పందించిన రాయుడు, "మిడిల్ ఓవర్లలో దాదాపు ఏడు ఓవర్లలో కేవలం 35 పరుగులు మాత్రమే చేయడం జట్టుకు తీవ్ర నష్టం కలిగించింది. టి20 క్రికెట్ ఇప్పుడు చాలా వేగంగా మారింది. మిడిల్ ఓవర్లలో కూడా జట్లు వేగంగా స్కోర్ చేయడం అవసరం. కి ఆ గేమ్‌లో తగిన ఉద్దేశ్యం కనిపించలేదు. ఒక ఆటను కోల్పోవచ్చు, కానీ పోరాడాలన్న ఉద్దేశ్యం అవసరం. మీరు స్టార్ట్ స్లోగా చేసి, చివర్లో స్పీడ్ పెంచాలని ఆశించడం సరైన వ్యూహం కాదు," అని అన్నారు. ఆ పిచ్‌పై పోటీకి కనీసం 190 పరుగులు అవసరమని, అందించిన స్కోరు సరిపోలేదని కూడా రాయుడు స్పష్టం చేశారు. తదుపరి షెడ్యూల్ ప్రకారం, ముంబై ఇండియన్స్ బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుండగా, చెన్నై శుక్రవారం అదే ప్రత్యర్థిని చెన్నైలో ఎదుర్కొననుంది. ఈ నేపథ్యంలో %జూఖ% ప్రదర్శనపై వస్తున్న విమర్శలు, యువ ఆటగాళ్లపై పెట్టిన ఆశలు, ధోనీ భవిష్యత్తు పాత్రపై చర్చలు మళ్లీ వేగం పుంజుకున్నాయి. రాయుడు వ్యాఖ్యలు ఈ సమస్యలన్నింటిపై వెలుగును ప్రసరించాయి.




# ఎవర్రా సామీ నువ్వు..

# 19 బంతుల్లో ఒక్క బౌండరీ కొట్టలే..

## టెస్ట్ బ్యాటింగ్‌తో చిర్రెత్తించిన రూ. 23 కోట్ల ప్లేయర్



ఐపీఎల్ 2025లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన 39వ మ్యాచ్‌లో 198 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు చాలా చెత్త ఆరంభం లభించింది. ఆ జట్టు ఓపెనర్లు రెహ్మానుల్లా గుర్బాజ్, సునీల్ నరైన్ ఇద్దరూ పవర్ ప్లేలోనే పెవిలియన్ చేరారు. కేకేఆర్ ఓపెనర్లు ఇద్దరూ 43 పరుగుల వద్ద పెవిలియన్ చేరారు. ఆ తరువాత వెంకటేష్ అయ్యర్ మైదానంలోకి అడుగుపెట్టాడు. అయ్యర్ తన పవర్ ఫుల్ షాట్లతో మ్యాచ్‌ను గెలిపిస్తాడని అంతా ఊహించారు. కానీ ఈ మ్యాచ్‌లో టెస్ట్ ఇన్నింగ్స్ ఆడి, ఫ్యాన్స్‌తోపాటు ఫ్రాంచైజీకి విరక్తి కలిగించాడు. అతను చాలా నెమ్మదిగా ఆడటంతో కోల్‌కతా విజయానికి దూరమైంది. తన ఇన్నింగ్స్‌లో ఒక్క బౌండరీ కూడా కొట్టలేకపోయాడు. ఇది చాలా అరుదుగా కనిపిస్తుంది.

### 19 బంతుల్లో 14 పరుగులు..

గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్ బ్యాటర్ వెంకటేష్ అయ్యర్ 19 బంతుల్లో 14 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను ఒక్క బౌండరీ కూడా కొట్టలేకపోయాడు. వెంకటేష్ క్రీజులోకి అడుగుపెట్టినప్పుడు, జట్టు స్కోరు 5.3 ఓవర్లలో 2 వికెట్లకు 43 పరుగులు. అతను పెవిలియన్‌కు తిరిగి వచ్చేసరికి, జట్టు స్కోరు 11.3 ఓవర్లలో 84 పరుగులు. అంటే, అతను ఔట్ అయ్యే ముందు, కెప్టెన్ అజింక్య రహానెతో కలిసి 36 బంతుల్లో కేవలం 40 పరుగుల భాగస్వామ్యాన్ని మాత్రమే చేశాడు. ఈ విధంగా కేకేఆర్‌పై పరుగుల ఒత్తిడి పెరుగుతూనే ఉంది. సాధారణంగా వెంకటేష్ అయ్యర్ వేగంగా పరుగులు చేయడంలో పేరుగాంచాడు. కానీ, గుజరాత్‌కి వ్యతిరేకంగా అతను పరుగుల కోసం ఇబ్బంది పడుతున్నట్లు కనిపించాడు. ఐపీఎల్ 2025 వేలంలో కోల్‌కతా నైట్ రైడర్స్ మళ్ళీ వెంకటేష్ అయ్యర్‌ను రూ. 23.75 కోట్లకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో ఫ్యాన్స్ వెంకటేష్ అయ్యర్‌ను ఏకిపారేస్తున్నారు. రూ. 23.75 కోట్లు బూడిదలో పోసిన పన్నీరైందంటూ విమర్శలు గుప్పిస్తున్నారు.

### ఈ సీజన్‌లో వెంకటేష్ అయ్యర్ ప్రదర్శన..

ఈ సీజన్‌లో, వెంకటేష్ అయ్యర్ 8 మ్యాచ్‌లలో 6 ఇన్నింగ్స్‌లలో 22.50 సగటుతో 135 పరుగులు మాత్రమే చేశాడు. అందులో ఒక అర్ధ సెంచరీ కూడా ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను 29 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 60 పరుగులు చేశాడు. గత సీజన్‌లో అతను 15 మ్యాచ్‌ల్లో 46.25 సగటుతో 370 పరుగులు చేశాడు. ఇందులో 4 అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఈ సీజన్‌లో అతని బ్యాట్ నుంచి ఎక్కువ పరుగులు రావడం లేదు. ఇది కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ఆందోళన కలిగించే విషయంగా మారింది. ఐపీఎల్ 2023లో, అతను ముంబై ఇండియన్స్‌పై 49 బంతుల్లో 5 ఫోర్లు, 9 సిక్సర్లతో 104 పరుగులు చేశాడు. ఇది ఐపీఎల్‌లో అతని తొలి సెంచరీ కావడం గమనార్హం.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com